VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K, U.S.A., New Zealand)
QEAC No. E334
: 1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
:91(40) 27628184, 27674037
:victoria.ashoknagar@gmail.com
://www.victoriaoverseas.com

ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 4 సంచిక: 261, పేజీలు - 08

సోమవారం, ఫిబ్రవరి 3, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

Host On Your Domain
Hosting / Admin Panel
Page Builder / Social links
Responsive Design
Advertisement Spaces
Search Engine Optimization
XML Sitemap
Automatic Software Updates
Publish Your Newspaper/Website Online
Contact Us : 9666136456

కాంగ్రెస్ ఎమ్మెల్యేల గ్రూపింగ్ వెనుక బీజేపీ.?

- సర్కారు మనుగడపై కిషన్ రెడ్డి వ్యాఖ్యలకు అదే సంకేతమా?

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాజకీయాల్లో ఓ అనూహ్యమైన మార్పు కనిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన పది మంది ఎమ్మెల్యేలు షాద్‌నగర్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పామ్ హౌస్‌లో చర్చలు జరిపారన్న విషయం బయటకు తెలియడంతో గగ్గోలు రేగింది. ప్రభుత్వంలో కీలక మంత్రిగా ఉన్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి తమకు పనులు, బిల్లులు రాకుండా చేస్తున్నామని తమ నియోజకవర్గాల్లో జోక్యం చేసుకుంటున్నారని వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఈ అంశాన్ని కాంగ్రెస్ సీరియస్ గా తీసుకునే అవకాశం ఉంది. అంతర్గతంగా ఏం జరుగుతుందో కానీ ఈ పరిణామంపై కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు కూడా హాట్ టాపిక్ గా మారాయి.

ప్రభుత్వం పడిపోవాలని తమకు లేదన్న కిషన్ రెడ్డి

తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అసంతృప్తికి గురవుతున్నారని వారు విడిగా సమావేశమైన అంశం తెలియదని కిషన్ రెడ్డి ఢిల్లీలో వ్యాఖ్యానించారు. తాము ప్రభుత్వం పడిపోవాలని కోరుకోవడం లేదన్నారు. అయితే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా వ్యతిరేకతను అంతకంతకూ పెంచుకుంటోందని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికిప్పుడు పడిపోతే తాము రావాలని అనుకోవడం లేదన్నారు. నాలుగేళ్ల పాటు వెయిట్ చేస్తామని కూడా చెప్పారు. కిషన్ రెడ్డి ఇలా చెప్పారంటే ప్రత్యేకంగా ఏదో ఉందన్న అభిప్రాయానికి వస్తున్నారు. ప్రజా వ్యతిరేకత వల్లనే ఎమ్మెల్యేలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టారని తర్వాత చెప్పే అవకాశాల్ని రాజకీయాల్లో కాదనలేమని అనుకోవచ్చు.

ఎమ్మెల్యేల వెనుక బీజేపీ ఉండే అవకాశం ఉందా.?

రాజకీయాల్లో ఏదైనా సాధ్యమే. మహారాష్ట్రలో కాంగ్రెస్ కూటమి ప్రభుత్వాన్ని కూల్చినప్పుడు ఉద్ధవ్ ధాక్రేకు అత్యంత సన్నిహితుడు అయిన ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న షిండే తిరుగుబాటు చేస్తారని ఎవరూ అనుకోలేదు. ఆ తర్వాత ఎమ్మెల్యేలంతా వరుసకట్టి ఉద్ధవ్ కు గుడ్ బై చెప్పారు. చివరికి ఏం జరిగిందో అందరూ చేశారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో న్యాయం జరగడం లేదని ఏకంగా పది మంది సమావేశం కావడం అంటే చిన్న విషయం కాదు. అందులోనూ ముఖ్యమంత్రి సొంత జిల్లా మహబూబ్ నగర్ కు చెందిన వారు ఎక్కువ మంది ఉన్నారు. బీజేపీ ఏదైనా ఆపరేషన్లు చేయాలనుకుంటే సీక్రెట్ గా చేసేస్తుంది. ఇప్పుడు కూడా అలాంటిదేమైనా జరుగుతుందో లేదో చెప్పడం కష్టం. కానీ పూర్తిగా తోసిపుచ్చడం కూడా తప్పేనని అనుకోవచ్చంటున్నారు.

ఎమ్మెల్యేల విషయంలో కాంగ్రెస్ వ్యూహం ఏమిటి.?

కాంగ్రెస్ పార్టీ తిరుగులేని మెజార్టీతో అధికారలోకి రాలేదు. కేవలం నలుగురు ఎమ్మెల్యేల మెజార్టీతో మాత్రమే అధికారంలోకి వచ్చారు. అయితే తర్వాత బీఆర్ఎస్ కు చెందిన పది మంది ఎమ్మెల్యేలు పార్టీలో చేరారు. వీరిలో ఎంత మంది మళ్లీ కాంగ్రెస్ పార్టీలో ఉంటారన్నది కూడా కష్టమే. కాంగ్రెస్ పార్టీతో అంటీ ముట్టనట్లుగా ఉన్న వారు ఆరేడుగురు ఉన్నారు. వీరంతా రాజకీయ అవసరాల కోసం పార్టీ మారారు. వీరిని పక్కన పెడితే తిరుగుబాటు

2లో..

మీ అడ్రస్ చెప్పండి లేఖ పంపిస్తాను

- ఢిల్లీ ఎన్నికల ర్యాలీలో మోదీ

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఢిల్లీ ఎన్నికలను పురస్కరించుకుని ప్రధాని మోదీ ఆర్కే పురం ప్రాంతంలో పర్యటించారు. దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ బీజేపీ చీఫ్ వీరేంద్ర సచ్‌దేవా, పార్టీ అభ్యర్థులు, నేతలు పర్వేష్ వర్మ, కైలాష్ గెహ్లోట్, రమేష్ బిధూరి తదితరులు పాల్గొన్నారు. అయితే తన ప్రసంగాన్ని ప్రారంభించే ముందు, మోదీ జనాల మధ్య ఉన్న తన చిత్రపటాన్ని గుర్తించారు. తన భద్రత కోసం మోహరించిన స్పెషల్

2లో..

వాట్సాప్ ద్వారా బస్సు టికెట్ల రిజర్వేషన్

- ఆర్టీసీ అధికారులకు కీలక ఆదేశాలు

అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీ ప్రభుత్వం వాట్సాప్ ఆధారిత సేవలను అందుబాటులోకి తెచ్చిన విషయం విదితమే. ఈ క్రమంలో వాట్సాప్ ద్వారా ఆర్టీసీ బస్సు టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికులను బస్సుల్లో అనుమతించాలని యాజమాన్యం ఆదేశాలు జారీ చేసింది.

2లో..

ఈనెల 15లోపే పంచాయతీ ఎన్నికల షెడ్యూల్

- మంత్రి పొంగులేటి కీలక ప్రకటన

2లో..

ప్రజలకు డబ్బు ఆశ చూపుతున్నారు

- నేను రాత్రంతా నిద్రపోలేదన్న కేజ్రీవాల్



2లో..

యూట్యూబ్ వీడియోలే గురువులు

- చోరీ చేసే ముందు రెక్కీ
- యూట్యూబ్ వీడియోలు చూసి ఎస్కేప్ ప్లాన్
- మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ ప్రభాకర్ కేసులో విస్తుపోయే విషయాలు

2లో..



తెలంగాణలో తేలిన కులగణన

- సామాజిక న్యాయం కోసమే ఈ సర్వే అన్న ఉత్తమ్

- మంత్రివర్గ ఉపసంఘానికి సర్వే నివేదిక సమర్పించిన ప్రణాళిక సంఘం
- రాహుల్ ఆశయం మేరకు కులగణన సర్వే చేపట్టామన్న ఉత్తమ్ కుమార్
- దేశంలో ఎక్కడా ఇటువంటి సర్వే జరగలేదని వెల్లడి

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో కులగణన, సామాజిక సర్వే నివేదిక కేబినెట్ సబ్ కమిటీకి అందింది. కులగణన, సామాజిక సర్వేలో రాష్ట్రంలోని 3.50 కోట్ల మంది వివరాలు అందించారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. ఈ కులగణన, సామాజిక సర్వే నివేదికను మంత్రివర్గం ముందుకు తీసుకెళ్లనున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో వెనుకబడిన తరగతులకు న్యాయం చేయాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా

2లో..

జగన్ ఆయువు పట్టుపై బాబు గురి.?

- దెబ్బతీసేందుకు భారీ స్కెచ్

అమరావతి (ప్రశ్న న్యూస్) కడప అంటేనే ముందుగా గుర్తొచ్చేది వైఎస్ కుటుంబం. ఆ కుటుంబానికి చెక్కుచెదరని అభిమానం కడప జిల్లాలో సొంతం. అటువంటి జిల్లాలో ఈసారి పట్టు సాధించింది తెలుగుదేశం పార్టీ కూటమి. పది అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను ఏడు స్థానాల్లో విజయం సాధించింది. టిడిపి ఆవిర్భావం నుంచి గతం ఎన్నడు ఇటువంటి విజయాన్ని ఆ పార్టీ చూడలేదు కడప జిల్లాలో. అందుకే ఈ పట్టును నిలుపుకోవాలని చంద్రబాబు భావిస్తున్నారు.

అందుకోసం ఆయన చేయని ప్రయత్నం అంటూ లేదు. వాస్తవానికి ఎన్నికల్లో వైసిపి ఓడిపోయింది. కానీ 40% ఓటు బ్యాంకు ఆ పార్టీ సాధించింది. అంటే ఇప్పటికీ వైసిపి అంటే అభిమానించే శ్రేణులు ఉన్నాయి. అందుకే ఎలాగైనా వైసీపీ ఓటింగ్ శాతం తగ్గించాలని.. జగన్ ఆత్మస్థైర్యం పై దెబ్బ తీయాలని చంద్రబాబు భావిస్తున్నారు. అందుకే ఆ పార్టీ కీలక నేతలు తమంతట తాము పార్టీని విడిచి పెట్టేలా ప్లాన్ చేస్తున్నారు. కేంద్రంలో ఉన్న బిజెపిని వాడుకుంటున్నారు ఈ విషయంలో. అదే సమయంలో వైసీపీకి కలిసివచ్చే అంశాలను నిర్వీర్యం చేయాలని భావిస్తున్నారు. అందులో భాగంగానే కడప జిల్లాలో

2లో..

ఢిల్లీలో చంద్రబాబు ఎన్నికల ప్రచారం

-ఆప్ పై ఘాటు విమర్శలు

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఢిల్లీ చేరుకున్నారు. ఆయన బీజేపీ అభ్యర్థుల తరఫున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఎయిర్ పోర్టులో ఆయనకు ఘనస్వాగతం లభించింది. ఢిల్లీలోని తన అధికారిక నివాసం 1 జన్ పథ్ కు వెళ్లిన చంద్రబాబు అక్కడ్నించి ఎన్నికల ప్రచారానికి తరలి వెళ్లారు. ఢిల్లీలో తెలుగువారు ఎక్కువగా నివసించే ప్రాంతాల్లో చంద్రబాబు ఎన్నికల ప్రచారం సాగుతోంది. బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని చంద్రబాబు తెలుగువారికి పిలుపు ఇచ్చారు. ఆయన తన సభల్లో తెలుగులోనే

2లో..

పార్టీలకు అతీతంగా కలిసి రండి

- రాష్ట్రానికి నిధులు సాధిద్దాం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ నిరసన చేపట్టింది. హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై అంబేద్కర్ విగ్రహం వద్ద చేపట్టినటువంటి నిరసన కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా మోదీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని

2లో..

మూసీ నిర్వాసితుల కోసం నిధులు విడుదల

- 15 వేల కుటుంబాలకు రిలీఫ్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మూసీ నిర్వాసితులకు తెలంగాణ సర్కారు రిలీఫ్ ఇచ్చింది. నిర్వాసితులకు ఆర్థిక సాయం అందించటం కోసం తెలంగాణ ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఈ మేరకు మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్?కు తెలంగాణ ప్రభుత్వం రూ.37 కోట్ల 50 లక్షలు నిధులు విడుదల చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ పురపాలక శాఖ నుంచి

2లో..

ఈనెల 15లోపే పంచాయతీ ఎన్నికల షెడ్యూల్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో ఏ క్షణమైనా పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావచ్చని గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న వేళ తాజాగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఫిబ్రవరి 15వ తేదీ లోపే పంచాయతీ ఎన్నికల తేదీలు రానున్నాయనే సంకేతాలు ఇచ్చారు. ఆదివారం ఖమ్మం జిల్లాలో పర్యటించిన మంత్రి పొంగులేటి ఎన్నికలు వస్తున్నాయ్, జాగ్రత్త అంటూ హస్తం పార్టీ కార్యకర్తలను అప్రమత్తం చేశారు. దీంతో పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ త్వరలోనే వెలువడే అవకాశాలు మెండుగా ఉన్నాయని అర్థం అవుతోంది. ఈ నేపథ్యంలోనే ఇప్పటికే క్షేత్ర స్థాయిలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు పార్టీలు, అభ్యర్థులు సన్నద్ధం అవుతూనే ఉన్నారు.మరోవైపు కులగణన నివేదికను కూడా అధికారులు మంత్రివర్గ ఉప సంఘానికి సమర్పించగా దాన్ని ఈనెల 4వ తేదీన కేబినెట్‌లో చర్చించనున్నట్లు మరో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించిన విషయం తెలిసిందే. అదే రోజున లేకపోతే ఈనెల 5వ తేదీన ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి కులగణన నివేదికను సభముందుకు తీసుకువస్తామని ప్రకటించారు. ఇప్పటికే అయితే రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు చేయాలంటే కులగణన తర్వాతే అని ఇప్పటికే ప్రభుత్వం తేల్చి చెప్పిన నేపథ్యంలో ఇప్పుడు ఆ కులగణన కూడా కొలిక్కి రావడంతో పంచాయతీ రిజర్వేషన్లకు మార్గం సుగమం అయింది. బీసీ రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో తీర్మానం చేసి దాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపించే అవకాశాలు ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అయితే దానిపై కేంద్ర ప్రభుత్వం స్పందన ఎలా ఉన్నా రిజర్వేషన్ల అంశంపై నిర్ణయం తీసుకుని ఫిబ్రవరి చివరి వారం లేదా మార్చి మొదటి వారంలో రాష్ట్రంలో గ్రామ పంచాయతీల ఎన్నికలకు వెళ్లాలనే కార్యాచరణతో రేవంత్ రెడ్డి సర్కార్ ఉన్నట్లు స్పష్టంగా అర్థం అవుతోంది. మరోవైపు ఇటీవలె హైదరాబాద్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమగ్ర కుటుంబ సర్వేపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల అంశం కూడా చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. అయితే పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధంగా ఉన్నామంటూ పంచాయతీరాజ్, రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు ముఖ్యమంత్రికి తెలిపినట్లు సమాచారం.

తెలంగాణలో తేలిన కులగణన

రాష్ట్రంలో కులగణన అంశంపై ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ సుల్తానియా కేబినెట్ సబ్‌కమిటీకి రిపోర్ట్ సమర్పించారు. కులగణన అంశంపై కేబినెట్ సబ్‌కమిటీ ముగిసిన తర్వాత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆశయం మేరకు రాష్ట్రంలో సామాజిక, కులగణన సర్వే చేపట్టినట్లు తెలిపారు. స్వాతంత్ర్యం రాకముందు నుంచి దేశంలో జనగణన జరుగుతోందని పేర్కొన్న ఉత్తమ్.. అసలైన పేదలను గుర్తించేందుకు కులగణన జరగలేదని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, కులగణన చేయాలని అసెంబ్లీ తీర్మానించిందని చెప్పారు. బలహీనవర్గాల అభ్యున్నతికి అవసరమైన వివరాల సేకరణకు కులగణన చేపట్టినట్లు వెల్లడించారు. సామాజిక కులగణన సర్వేలో 1,03,889 మంది ఎన్యుమరేటర్లు పాల్గొన్నారని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 3.50 కోట్ల మంది ప్రజలు సర్వేలో పాల్గొని వివరాలు అందించారని చెప్పారు. ఇది రాష్ట్ర జనాభాలో 96.9 శాతం అని వెల్లడించారు. రాష్ట్రంలోని 3.1శాతం మంది అంటే 16 లక్షల మంది పలు కారణాల వల్ల వివరాలు అందించలేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఇందులో ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ, ఉపాధి సహా పలు అంశాలపై సమగ్ర అధ్యయనం జరిగిందని చెప్పారు. ఈ కులగణనను అడ్డుకోవాలని కొందరు ప్రయత్నించినా అధికారులు సక్సెస్‌ఫుల్‌గా పూర్తి చేసినట్లు వెల్లడించారు. ఈనెల 4వ తేదీన కేబినెట్ ముందు కులగణన సర్వే నివేదికను ప్రవేశపెడతామని ఉత్తమ్ స్పష్టం చేశారు. అదే రోజున అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. కేబినెట్‌లో చర్చించిన వెంటనే దాన్ని అసెంబ్లీలో ప్రవేశ పెడతామని తెలిపారు.

కులగణన సర్వేలోని ముఖ్యాంశాలు

– రాష్ట్రంలోని వివరాలు అందించినవారు 3,54,77,554 మంది. – మొత్తం వివరాలు అందించిన కుటుంబాల సంఖ్య 1,12,15,131 – కులగణన సర్వేలో పాల్గొన్న జనాభా 96.90 శాతం – సర్వేలో పాల్గొనని జనాభా 3.10 శాతం – కులగణన సర్వే ప్రకారం రాష్ట్రంలో ఎస్సీల జనాభా 17.43 శాతం – ఎస్టీల జనాభా 10.45 శాతం – రాష్ట్రంలో బీసీల జనాభా 46.25 శాతం – ముస్లిం మైనారిటీల బీసీల జనాభా 10.08 – ముస్లిం మైనారిటీ బీసీలు సహా మొత్తం బీసీల జనాభా 56.33 శాతం – ముస్లిం మైనారిటీ ఓసీల జనాభా 2.48 శాతం – రాష్ట్రంలో మొత్తం ముస్లిం మైనారిటీల జనాభా 12.56 శాతం – రాష్ట్రంలో మొత్తం ఓసీల జనాభా 15.79 శాతం

ఢిల్లీలో చంద్రబాబు ఎన్నికల ప్రచారం కలిసి రండి

ప్రసంగించారు. ఈ సందర్భంగా తన ప్రసంగంలో ఆయన అధికారిక ఆప్ ను టార్గెట్ చేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో ఆప్ విఫలమైందని, అదే సమయంలో నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్రం ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటోందని అన్నారు. తాగునీరు అందించడంలో ఆప్ విఫలమైందని, ప్రధాని మోదీ అమృత్ పథకం కింద స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నారని వివరించారు. కేంద్రం నిధులు ఇచ్చినా సద్వినియోగం చేసుకోలేని దద్దమ్మ ప్రభుత్వం ఆప్ ప్రభుత్వం అని ఘాటు వ్యాఖ్యలు చేశారు.ఢిల్లీ దుర్గంధభరితంగా ఉందని దీనికి కారణం ఎవరని ప్రశ్నించారు. యమునా నది ప్రక్షాళన చేస్తామని 10 ఏళ్లుగా చెబుతున్నారు కానీ యమునా నది ప్రక్షాళన జరగాలంటే అది మోదీకే సాధ్యమని చంద్రబాబు పేర్కొన్నారు. ఢిల్లీలో కాలుష్యం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదని, ఈ సభకు వచ్చిన వాళ్లు కూడా కాలుష్యం దెబ్బకు ఎప్పుడెప్పుడు వెళ్లిపోదామా అనుకుంటున్నారని వ్యాఖ్యానించారు.“మనకు కావాల్సింది ఆయారాంలు గయారాంలు కాదు, ప్యాలెస్ లు కట్టుకునే వాళ్లు కాదు, ప్రజల కోసం పాటుపడే వాళ్లు కావాలి, అభివృద్ధి జరగాలంటే బీజేపీని గెలిపించాలి, కమలం గుర్తుకు ఓటేయాలి ఇక్కడ పోటీ చేస్తున్న సంజయ్ గోయల్ ను గెలిపించాలి, 1995లో హైదరాబాద్ ఎలా ఉందో ప్రస్తుతం ఢిల్లీ అలా ఉంది. ఇక్కడ గాలి కాలుష్యమే కాదు రాజకీయ కాలుష్యం కూడా ఉంది. ఆంధ్రప్రదేశ్ లో జరిగిన ఎన్నికల్లో మా కూటమిని నమ్మి ప్రజలు ఓట్లేశారు వైసీపీని ఇంటికి పంపించారు, డబుల్ ఇంజిన్ సర్కారుకే ప్రజలు ఓట్లేశారు, ఆరు నెలల్లోనే లక్షల కోట్ల అభివృద్ధికి బాటలు వేశాం, ఇక్కడ ఢిల్లీలో ఆప్ ఇంజిన్ సర్కారు కావాలా, మీకు డబుల్ ఇంజిన్ సర్కారు కావాలా?” అని చంద్రబాబు తన ప్రసంగంలో పేర్కొన్నారు.

పార్టీలకు అతీతంగా కలిసి రండి

ధ్వజమెత్తారు. దేశాభివృద్ధికి తెలంగాణ రాష్ట్రం ఎంతో సహాయపడుతుంటే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రం పట్ల వివక్ష చూపిందని మండిపడ్డారు. కేంద్రం వివక్షను ప్రజాక్షేత్రంలోనే ఎండగట్టాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులకు సాయం చేయాలని పలుసార్లు కేంద్రానికి నివేదికలు ఇచ్చినప్పటికీ పట్టించుకోలేదన్నారు.
తెలంగాణ అభ్యున్నతి కోసం రాజకీయాలకు అతీతంగా ప్రతి తెలంగాణ పౌరుడు ఏకతాటిపైకి రావాలిసిన అవసరం ఉందని మంత్రులు సీతక్క, పొన్నం అన్నారు. రాష్ట్ర ప్రజలు ఎనిమిది మంది ఎంపీలను గెలిపించినప్పటికీ నిధులను రాబట్టడంలో వారు పూర్తిగా విఫలం చెందారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి సహా మంత్రులు పలు దఫాలుగా ప్రధాని మోదీ సహా కేంద్ర మంత్రులను రాష్ట్ర అభివృద్ధి కోసం నిధులు అడిగినప్పటికీ నిరాశే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ సంక్షేమం, అభివృద్ధి కోసం రాజకీయాలను పక్కన పెట్టి పార్టీలకు అతీతంగా కలిసి రావాలని కోరారు. కేంద్ర నిధులు ఇచ్చే వరకు శాంతియుతంగా పోరాటం చేస్తామని తేల్చి చెప్పారు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగానే నిధులు ఇవ్వకుండా వివక్ష చూపుతోందని , పార్టీలకు అతీతంగా అందరం ఏకమై రాష్ట్రాభివృద్ధి కోసం నిధులు రాబట్టేందుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకువద్దామని కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు, పలువురు కార్పోరేషన్ ఛైర్మన్లు ప్రజలకు పిలుపునిచ్చారు.

మూసీ నిర్వాసితుల కోసం నిధులు విడుదల

ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. కాలుష్య కారకాలతో నిండిపోయిన మూసీ నదిని పునరుజ్జీవం చేయాలని తెలంగాణ సర్కారు నిర్ణయించిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా మూసీ సుందరీకరణ కోసం చర్యలు చేపడుతున్నారు. ఈ క్రమంలోనే మూసీ పరివాహక ప్రాంతాల్లో నివశించేవారిని ప్రభుత్వం ఖాళీ చేయిస్తోంది. మూసీ పరివాహక ప్రాంతంలో అక్రమ నిర్మాణాలు ఏర్పాటు చేసుకున్న వారిని అధికారులు అక్కడి నుంచి ఖాళీ చేయిస్తున్నారు. నిర్వాసితులకు పునరావాసంతో పాటుగా ఆర్థిక సాయం చేస్తామని తెలంగాణ సర్కారు గతంలో ప్రకటించింది. అందులో భాగంగానే మూసీ పరివాహక ప్రాంతం నుంచి ఇల్లు ఖాళీ చేసి వెళ్తున్న కుటుంబాలకు రూ. 25 వేలు ఆర్థిక సాయం అందిస్తోంది.

ఈ క్రమంలోనే 15 వేల కుటుంబాలకు 25 వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించేందుకు ఈ రూ.37.50 కోట్లను విడుదల చేశారు. మరోవైపు మూసీ నిర్వాసితుల కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. నిర్వాసితులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇచ్చేందుకు సిద్ధమైంది. అలాగే హైదరాబాద్‌లోని వేర్వేరు ప్రాంతాల్లో ఉన్న 16 వేలకు పైగా ఇళ్లను వీరికి ఇచ్చేలా గతంలోనే నిర్ణయం తీసుకున్నారు. ఇక మూసీ నది అభివృద్ధి ప్రాజెక్టులో సైతం అధికారులు వేగం పెంచారు. అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు అవసరమైన భూసేకరణ చేపట్టాలని నిర్ణయించారు. మూడు జిల్లాల పరిధిలోని మూసీ నదిపై సర్వే చేసిన అధికారులు మూసీ నదీ గర్భంలోనూ, బఫర్‌జోన్‌లోనూ సుమారు పదివేలకుపైగా నిర్మాణాలను గుర్తించారు. జిల్లా కలెక్టర్ల నేతృత్వంలో ఇంటింటి సర్వే కూడా నిర్వహించారు. అలాగే పునరావాసం కల్పించిన తర్వాతే ఆక్రమణలను తొలగిస్తామని అధికారులు చెప్తున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ నష్టపరిహారం, పునరావాసం అందిస్తామని స్పష్టం చేస్తున్నారు.

కాంగ్రెస్ ఎమ్మెల్యేల గ్రూపింగ్ వెనుక బీజేపీ.?

చేసిన ఎమ్మెల్యేలు రాజకీయం చేస్తే రేవంత్ సర్కార్ రిస్క్ లో పడుతుంది. అయితే ప్రభుత్వాన్ని కాపాడుకునేందుకు రేవంత్ రెడ్డి ఎంతకైనా తెగిస్తారని చెప్పక తప్పదు. అందుకే ఆ ఎమ్మెల్యేలు ఎలాంటి వ్యూహం పాటిస్తారన్నది కీలకం. ఈ వ్యవహారంలో బీజేపీ లేకపోతే టీ కప్పులో తుపానులాగా తేలిపోతుంది. ఒక వేళ ఉంటే మాత్రం, పెద్ద తుపానుగా మారుతుంది. ఏం జరుగుతుందో వేచి చూద్దాం.

మీ అడ్రస్ చెప్పండి లేఖ పంపిస్తాను

ప్రొటెక్షన్ గ్రూప్ సిబ్బందిని పిలిచి, తన వద్దకు ఆ పోర్ట్రెయిట్ తీసుకురావాలని కోరారు. పోర్ట్రెయిట్‌పై అడ్రస్ రాయమని ఆ ఆర్టిస్ట్‌ను కోరడమే కాకుండా, త్వరలో అతనికి లేఖ రాస్తానని చెప్పడం అందర్నీ ఆశ్చర్యానికి గురి చేసింది.

బడ్జెట్ ప్రసంగంపై మోదీ ఏమన్నారంటే..

బడ్జెట్‌ను ప్రస్తావిస్తూ, నెహ్రూ కాలంలో ఒక వ్యక్తి రూ.12 లక్షలు సంపాదిస్తే, నాలుగో వంతు పన్ను వసూలు చేసే వారని మోదీ కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. “జవహర్‌లాల్ నెహ్రూ కాలంలో ఎవరికైనా జీతం రూ.12 లక్షలు ఉంటే అందులో నాలుగో వంతు పన్ను చెల్లించాల్సి వచ్చేది. ఆ తర్వాత ఇందిరాగాంధీ ప్రభుత్వంలో రూ.12 లక్షల జీతముంటే రూ.10 లక్షలు పన్నుకే పోయేది” అని మోదీ చెప్పారు. ఆ తర్వాత 10 –12 ఏళ్ల వరకు కూడా అంటే కాంగ్రెస్ టైంలో మీకు రూ.12 లక్షల జీతం ఉంటే రూ.2,60,000 పన్ను చెల్లించేవారు. నిన్నా, మొన్నా వచ్చిన బీజేపీ ప్రభుత్వంలో ఇప్పుడు రూ.12 లక్షలు సంపాదిస్తున్నా వారు కనీసం ఒక్క రూపాయి కూడా పన్ను కింద చెల్లించనక్కర్లేదు” అని తెలిపారు. ఇది మిడిల్ క్లాస్ ఫ్రెండ్లీ బడ్జెట్ అని కొనియాడారు. ‘వికసిత్ భారత్’ కలను నెరవేర్చడానికి భారతదేశంలో నాలుగు స్తంభాలను బలోపేతం చేస్తానని హామీ ఇచ్చానన్న మోదీ ఆ నాలుగు స్తంభాలు రైతులు, మహిళలు, యువత, పేదలని చెప్పుకొచ్చారు.

వచ్చే ఎన్నికల్లో బీజేపీదే అధికారం

దేశ రాజధానిలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ప్రధాని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సమయంలోనే అధికార ఆమ్ ఆద్మీ పార్టీని హేళన చేస్తూ, గత పదకొండేళ్లలో ఆప్ నగరాన్ని నాశనం చేసిందని అన్నారు. ఆప్ నేతలపై ప్రజలు కోపంగా ఉన్నారని, తమ పార్టీని కూడా ప్రజలు ద్వేషిస్తున్నారని వారికి తెలుసునని చెప్పారు. వసంత పంచమితో వాతావరణంలో మార్పు మొదలవుతుందని, అలాగే ఫిబ్రవరి 5న మూడు రోజుల తర్వాత ఢిల్లీలో అభివృద్ధి అనే కొత్త వసంతం రాబోతుందని చెప్పారు. ఈ ఏడాది ఇక్కడ బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

వాట్సాప్ ద్వారా బస్సు టికెట్ల రిజర్వేషన్

దూర ప్రాంత బస్సు సర్వీసులన్నింటిలో వాట్సాప్ ద్వారా టికెట్ల బుకింగ్‌కు అవకాశం కల్పించారు. దీనిపై క్షేత్రస్థాయి సిబ్బందికి అవగాహన కల్పించాలని అన్ని జిల్లాల అధికారులు, డిపో మేనేజర్లకు యాజమాన్యం ఆదేశాలు ఇచ్చింది.

వాట్సాప్ ద్వారా టికెట్ ఎలా బుక్ చేసుకోవాలంటే.?

బస్సు టికెట్లు బుక్ చేసుకోవాలనుకునే వినియోగదారులు వాట్సాప్ ద్వారా 9552300009 నంబర్‌కు ముందుగా ‘హాయ్’ అని సందేశం పంపాలి. వెంటనే అందుబాటులో ఉన్న సేవల జాబితా కనిపిస్తుంది. అందులో ఆర్టీసీ టికెట్ బుకింగ్/రద్దు అనే ఆప్షన్‌ను ఎంచుకోవాలి. అనంతరం బయలుదేరే ప్రదేశం, గమ్యస్థానం, తేదీ వంటి వివరాలు నమోదు చేస్తే అందుబాటులో ఉన్న సర్వీసులను చూపిస్తుంది. వాటిలో సీట్లు ఎంపిక చేసుకుని ఆన్‌లైన్ లేదా డిజిటల్ చెల్లింపులు చేయాలి. వెంటనే బుక్ చేసుకున్న వ్యక్తి వాట్సాప్ నంబర్‌కు టికెట్ వస్తుంది. వాట్సాప్‌లో వచ్చిన టికెట్‌ను చూపి ప్రయాణికులు ఆ బస్సులో ప్రయాణించవచ్చు.

జగన్ ఆయువు పట్టుపై బాబు గురి.?

మహానాడు ఏర్పాటుకు సిద్ధపడ్డారు.

కడపలో మహానాడు

తెలుగుదేశం పార్టీకి అతిపెద్ద కార్యక్రమం మహానాడు. పార్టీ ఆవిర్భావం నుంచి ఏటా మహానాడు వేడుకగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. మూడు రోజుల జరిగే ఈ కార్యక్రమంలో పార్టీ భవిష్యత్ కార్యాచరణ, పార్టీ బలోపేతానికి తీసుకోవలసిన అంశాలపై చర్చిస్తారు. తీర్మానాలు చేసి ఆమోదిస్తారు.

ఒక విధంగా చెప్పాలంటే తెలుగుదేశం పార్టీకి ఊపిరి పోసేది మహానాడు. 2019 ఎన్నికల్లో టిడిపి దారుణంగా ఓడిపోయింది. కానీ ప్రకాశం జిల్లాలో ఏర్పాటు చేసిన మహానాడు పార్టీ పరిస్థితిని మార్చేసింది. అప్పటివరకు తెలుగుదేశం పార్టీ ఉంటుందా అన్న అనుమానం ఉండేది. కానీ దానిని పటా పంచలు చేసింది ప్రకాశం జిల్లాలో ఏర్పాటుచేసిన మహానాడు. అంతటి మహానాడు ను కడప జిల్లాలో ఏర్పాటు చేయాలని చంద్రబాబు భావించడం వెనుక భారీ స్కెచ్ ఉన్నట్లు తెలుస్తోంది.

మసకబారిన చరిత్ర

కడప జిల్లా అంటే ముందుగా గుర్తొచ్చేది వైయస్ కుటుంబం. అయితే ఈ ఎన్నికల్లో మాత్రం ఆ కుటుంబ చరిత్ర మసకబారింది అని చెప్పవచ్చు. రాజశేఖర్ రెడ్డి కుటుంబంలో తలెత్తిన విభేదాలు, వివేకానంద రెడ్డి హత్య అంశం కుదిపేసింది.

ఈ ఎన్నికల్లో కడప జిల్లాలో వైసీపీ ఓడిపోవడం అనేది ఒక రికార్డ్. అందుకే వైసీపీ పుంజుకోకుండా ఉండాలంటే చంద్రబాబు తన బుర్రకు మరింత పదును పెడుతున్నారు. అందులో భాగంగా కడప జిల్లాలో మే 27, 28, 29 తేదీల్లో మహానాడు నిర్వహించాలని నిర్ణయించారు. రాష్ట్రం యావత్ పసుపు శ్రేణులు కడప జిల్లాకు చేరుకునేలా ప్లాన్ చేస్తున్నారు.

వైసిపి పని అయిపోయిందన్న సంకేతాలు

వైసిపి పని అయిపోయిందని చెప్పడమే చంద్రబాబు లక్ష్యంగా తెలుస్తోంది. 2029 ఎన్నికల్లో జగన్ మళ్ళీ అధికారంలోకి వస్తారని వైసీపీ శ్రేణులు ఆశాభావంతో ఉన్నాయి. అటు వైసీపీ నేతల ప్రకటనలు కూడా అలానే ఉన్నాయి. అయితే ఇప్పుడిప్పుడే వైసీపీ కీలక నేతలపై పట్టు బిగిస్తోంది కూటమి. బీజేపీ ద్వారా వారిని కట్టడి చేసే ప్రయత్నం చేస్తోంది. అందులో భాగంగానే విజయసాయిరెడ్డి రాజీనామా. ఆయన ఏకంగా రాజకీయాలకు దూరమవుతున్నట్లు ప్రకటించారు. ఇంకా చాలామంది వైసిపి కీలక నేతలు బయటకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. ఒకవైపు కూటమి కేసులతో ఉక్కు పాదం మోపుతోంది. మరోవైపు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ సైతం తన ప్రతాపాన్ని చూపుతోంది.

భారీగా జన సమీకరణ

కడప జిల్లాలో జరిగే మహానాడుకు భారీగా జన సమీకరణ చేయాలని తెలుగుదేశం పార్టీ ప్లాన్ చేస్తోంది. కార్యక్రమాన్ని సక్సెస్ చేయడం ద్వారా జగన్ కు గట్టి సమాధానం చెప్పాలని భావిస్తోంది. జగన్ సొంత జిల్లాలో భారీగా జనాలను చూపించి ఇక వైసీపీ పని అయిపోయిందని సంకేతాలు ఇచ్చేలా చంద్రబాబు భారీ ప్రణాళిక రూపొందించినట్లు తెలుస్తోంది. రాయలసీమలోని నాలుగు జిల్లాలతో పాటు కోస్తాంధ్ర నుంచి, ఉత్తరాంధ్ర నుంచి భారీగా జనాలను సమీకరించాలన్నది ప్రణాళిక. తద్వారా కడప నడిబొడ్డున సౌండ్ చేయాలని చంద్రబాబు భావిస్తున్నారు. మరి ఇది ఎంతవరకు వర్కౌట్ అవుతుందో చూడాలి.

ఏపీలో రోడ్డెక్కిన రిజిస్ట్రేషన్లు..

– ఛాయ్ హోటల్‌లో కూర్చొని దస్తావేజులపై సంతకాలు చేసిన సబ్ రిజిస్ట్రార్

ఛాయ్ హోటల్‌లో కూర్చొని భూముల రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన ఫైళ్లపై సబ్ రిజిస్ట్రార్ సంతకాలు చేయడం ఇప్పుడు ఏపీలో దుమారం రేపుతోంది. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది.వివరాల్లోకి వెళ్తే.. ఏపీలోని భూముల మార్కెట్ విలువను రాష్ట్ర ప్రభుత్వం సవరించింది. ఆ విలువ శనివారం నుంచి అమల్లోకి వచ్చింది. ఈ నేపథ్యంలో కొత్త విలువ అమలులోకి రాకముందే రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని పెద్దసంఖ్యలో క్రయవిక్రయదారులు రిజిస్ట్రేషన్ ఆఫీసులకు రావడం మొదలుపెట్టారు. ఈ క్రమంలోనే దళారులతో కుమ్మక్కై ఎక్కువ మొత్తంలో రిజిస్ట్రేషన్లు చేసేందుకు శ్రీసత్యసాయి జిల్లా కదిరి రిజిస్ట్రార్ శ్రీనివాసులు ప్లాన్ చేసుకున్నారు.

ఈ క్రమంలో కొత్త విలువలు అమల్లోకి రావడానికి ఒక్క రోజు ముందు అంటే శుక్రవారం నాడు రిజిస్ట్రార్ శ్రీనివాసులు సెలవు పెట్టారు. ఆఫీసుకు రాకుండా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీ సమీపంలో ఉన్న ఓ ఛాయ్ కొట్టులో తన దుకాణాన్ని తెరిచారు. దళారులతో కలిసి వచ్చిన అర్జీదారులను ఛాయ్ హోటల్‌కు పిలిపించుకుని అక్కడే దస్తావేజులపై సంతకాలు చేశారు. ఇది గమనించిన స్థానికులు ఈ తతంగాన్ని వీడియో తీసి సోషల్‌మీడియాలో పోస్టు చేశారు. దీంతో ఈ వీడియో వైరల్‌గా మారింది.ఈ నిర్వాకంపై వివరణ కోరేందుకు మీడియా ప్రతినిధులు ప్రయత్నించగా.. సబ్ రిజిస్ట్రార్ శ్రీనివాసులు అందుబాటులోకి రాలేదు.

ప్రజలకు డబ్బు ఆశ చూపుతున్నారు

– నేను రాత్రంతా నిద్రపోలేదన్న కేజ్రీవాల్

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) దేశ రాజధాని ఢిల్లీలో రాజకీయం వేడెక్కుతోంది. ఈ నెల 5వ తేదీన అసెంబ్లీ ఎలక్షన్లు జరుగనున్నాయి. నేపథ్యంలో ఎన్నికల సమయం దగ్గరపడుతున్న వేళ బీజేపీ, అధికార ఆప్ నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఆప్ కన్వీనర్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ బీజేపీపై విరుచుకుపడ్డారు. తమ కార్యకర్తలపై దాడులకు పాల్పడుతూ బీజేపీ గూండాయిజం చేస్తోందని మండిపడ్డారు. ఓటర్లకు డబ్బులు ఎరగా చూపి ఓట్లు డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు.

షాక్కు గురయ్యా..

కేజ్రీవాల్ ఆదివారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ బీజేపీపై ఫైర్ అయ్యారు. బీజేపీ నేతలు దౌర్జన్యం చేస్తున్నారని స్లమ్స్ నుంచి అనేక కాల్స్ రావడం చూసి షాక్కు గురయ్యానని అన్నారు. ‘స్లమ్లో ఉన్న ఇంటింటికీ వెళ్లి బీజేపీకి ఓటు వేయాలని, ప్రతిఫలంగా రూ.3,000 తీసుకోవాలని ప్రజలను అడుగుతున్నారు. ఈ విషయంపై స్లమ్స్ నుంచి చాలా కాల్స్ వస్తున్నాయి. ఇది విన్న నేను షాక్ అయ్యాను. శనివారం రాత్రంతా నిద్ర పోలేదు’ అని కేజ్రీవాల్ అన్నారు.

బీజేపీ నేతల నుంచి డబ్బులు తీసుకోండి కానీ వారికి ఓటేయొద్దు

బీజేపీ నేతలు ప్రజలను ట్రాప్ చేసే కుట్ర పన్నుతున్నారని, వారి వలలో పడవద్దని ఢిల్లీ ప్రజలకు కేజ్రీవాల్ విజ్ఞప్తి చేశారు. ఓ పెద్దన్నలా మిమ్మల్ని కోరుతున్నానని అన్నారు. వారు చెప్పిన విధంగా డబ్బులు తీసుకొని గనక ఓటు వేస్తే తిరిగి మీమీదే వారు కేసులు పెట్టి అరెస్ట్ చేయిస్తారని అన్నారు. బీజేపీ నేతల నుంచి డబ్బులు తీసుకోండి కానీ వారికి ఓటు వేయొద్దని ప్రజలకు సూచించారు.

బెదిరింపులకు మేం భయపడం

‘ఢిల్లీలో జరిగే ఎన్నికల్లో ఆప్ విజయం దిశగా పయనిస్తోంది. ఇది భాజపా నాయకులను.. ముఖ్యంగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, ను నిరాశకు గురిచేస్తోంది. అందుకే ఆ పార్టీ నేతలు ఆప్ కార్యకర్తలపై బెదిరింపులు, దాడులకు తెగబడుతున్నారు. ఇలాంటి బెదిరింపులకు మేము భయపడం. ఆ పార్టీకి ఢిల్లీ అభివృద్ధిపై అజెండా లేదు. వారికి కేవలం గూండాయిజం మాత్రమే తెలుసు. ఢిల్లీ ప్రజలంతా ఎన్నికల్లో బీజేపీను ఓడించి బుద్ధిచెప్పాలి’ అని ఢిల్లీ మాజీ సీఎం అన్నారు.

ఎలక్షన్ కమిషన్కు లేఖ

తమ పార్టీ నేతలపై బీజేపీ నాయకులు దాడులకు పాల్పడుతున్నారని ఎన్నికల కమిషన్కు కేజ్రీవాల్ లేఖ రాశారు. ఈ లేఖలో ఆప్ కార్యకర్తలను, బీజేపీ కార్యకర్తలు బెదిరింపులకు గురిచేస్తున్నారని, వారిని వేధిస్తున్నారని పేర్కొన్నారు. దీనిపై ఆయన మాట్లాడుతూ ‘మా వాలంటీర్లను బెదిరింపులు, వేధింపులకు గురిచేయడం పట్ల తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తున్నా. శనివారం మా సీనియర్ వాలంటీర్ చేతన్ సెక్షన్ 126 కింద తిలక్ మార్గ్‌లో అతడిని నిర్బంధించారు. అతడిపై కేసు బుక్ చేశారు. ఈ పరిణామాలతో స్పృహ తప్పి పడిపోతే హాస్పిటల్‌కు తరలించారు’ అని లేఖలో పేర్కొన్నారు.

తప్పుడు వార్తలు క్రియేట్ చేసేందుకు కేజ్రీవాల్ వెనుకాడడు

కేజ్రీవాల్ వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ సంబిత్ పాత్రా తీవ్రంగా స్పందించారు. తప్పుడు వార్తలు క్రియేట్ చేసేందుకు కేజ్రీవాల్ ఏనాడు వెనకాడడని అన్నారు. ఆయన ప్రభుత్వంలోని ప్రతి డిపార్ట్మెంట్లో అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు.

యూట్యూబ్ వీడియోలే గురువులు

– చోరీ చేసే ముందు రెక్కీ – యూట్యూబ్ వీడియోలు చూసి ఎస్కేప్ ప్లాన్

– మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ ప్రభాకర్ కేసులో విస్తుపోయే విషయాలు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ గచ్చిబౌలిలోని ప్రిజం పబ్‌లో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ బత్తుల ప్రభాకర్‌ను పోలీసులు శనివారం అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. నిందితున్ని పట్టుకునే క్రమంలో పోలీసులపైకి కాల్పులు జరపగా ఓ కానిస్టేబుల్ సహా పబ్ బౌన్సర్‌కు గాయాలయ్యాయి. ఈ క్రమంలో ప్రభాకర్‌ను విచారించిన పోలీసులు సంచలన విషయాలు వెల్లడ

భళా.. బాపట్ల బ్లాక్ రైస్!

బీపీటీ 2841 రకం నల్ల బియ్యం వంగడాన్ని బాపట్ల వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. రోగనిరోధక శక్తిని పెంపొందించే యాంటీ ఆక్సిడెంట్లతో పాటు ఐరన్, జింక్ వంటి సూక్ష్మపోషకాలను పుష్కలంగా కలిగి ఉండటం.. పంట పడిపోకుండా ఉండటం, చీడపీడలను తట్టుకోవటం, ఎకరానికి 30-35 బస్తాల దిగుబడినివ్వటం దీని ప్రత్యేకతలు. రైతుల పొలాల్లో ప్రయోగాత్మకంగా సాగు చేయించగా వరుసగా మూడేళ్లు సత్ఫలితాలు వచ్చాయి. సేంద్రియ/ప్రకృతి సేద్యానికి అనువైన ఈ విశిష్ట వంగడం అధికారిక విడుదలకు సిద్ధమవుతోంది. ఆరోగ్యకరమైన ఆహారం గురించి వినియోగదారుల్లో ఇటీవల అవగాహన పెరగడం, ప్రజల కొనుగోలు శక్తి పెరగడం వలన పోషకాలు కలిగిన ఆహార పదార్థాల వాడకం పెరిగింది.

సేంద్రియ ఆహారోత్పత్తులపై కొనుగోలుదారులు ఆసక్తి చూపుతున్నందున నలుపు, ఎరుపు దేశవాళీ వరి రకాల సాగు, వాడకం క్రమక్రమంగా పెరుగుతోంది. కోతకు ముందు పడిపోవటం, దిగుబడులు తక్కువగా ఉండటం వంటి సమస్యలను తట్టుకునే సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ పూర్వరంగంలో బాపట్ల వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు ఎకరానికి 30-35 బస్తాల దిగుబడినిచ్చే బీపీటీ 2841 బ్లాక్ రైస్ వంగడాన్ని అభివృద్ధి చేయటం విశేషం.

130-140 రోజుల పంట యం.టి.యు. 7029, ఐ.ఆర్.జి.సి. 18195, యం.టి.యు. 1081 అనే రకాల సంకరం ద్వారా బీపీటీ 2841 సన్న రకం బ్లాక్ రైస్ వంగడాన్ని శాస్త్రవేత్తలు రూపొందించారు. డా. బి. కృష్ణవేణి, డా. డి. సందీప్ రాజా, డా. సి.వి. రామారావు, డా. వై. సునీత, డా. కె.ఎ. మృదుల ఈ వంగడాన్ని అభివృద్ధి చేశారు. 2019-20 ఖరీఫ్ సీజను నుంచి రైతు క్షేత్రాల్లో మినీ కిట్ పరీక్షల నిర్వహణకు అనుమతి పొందింది.దీని పంట కాలం 130-140 రోజులు. ఈ రకం దాదాపు 110 సెం.మీ. ఎత్తు పెరుగుతుంది. పడిపోదు. దోమపోటు, అగ్గి తెగుళ్లను కొంత వరకు తట్టుకుంటుంది. మధ్యస్త సన్న రకం. వెయ్యి గింజల బరువు సుమారు 14-14.5 గ్రాములు. పైపొట్టును మాత్రమే తొలగించినప్పుడు (దంపుడు బియ్యం) 76.6% రికవరీనిస్తుంది. పాలీష్ చేస్తే 66% రికవరీనిస్తుంది. దంపుడు బియ్యం తింటే దీనిలోని యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర పోషకాలన్నీ శరీరానికి అందుతాయి. పాలీష్ చేస్తే పై పొరలలోని నలుపు రంగులో ఉండే అంథోసైనిన్ తవుడులోకి వెళ్లి పోతుంది.

ఎకరానికి 35 బస్తాల దిగుబడి బీపీటీ 2841 రకం నారును 20"15 సె.మీ. దూరంలో నాటుకుంటే హెక్టారుకు 6 టన్నుల వరకు దిగుబడినిస్తుంది. అయితే, పిలక చేసే సామర్థ్యం తక్కువ కాబట్టి 15"15 సెం.మీ. దూరంలో నాటుకుంటే (ఎకరానికి 20-25 కిలోల విత్తనం అవసరం) మంచిదని, ఇలా చేస్తే ఎకరానికి 35 బస్తాల (హెక్టారుకు 6.5 టన్నుల) వరకు దిగుబడి సాధించవచ్చని రైతుల అనుభవాల్లో తేలిందని బాపట్ల ఏఆర్ఎస్ ప్రధాన శాస్త్రవేత్త, చెప్పారు.

రోగనిరోధక శక్తే కీలకం బీపీటీ 2841 సన్న వరి బియ్యం రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయి. ఈ బియ్యం పైపొర నలుపు రంగులో ఉంటుంది. బియ్యానికి పై పొరలలోని నలుపు రంగు ఆంథోసైనిన్ అనే పదార్థం వల్ల వస్తుంది. మామూలుగా మనం రోజూ ఆహారంగీ తీసుకునే వరి రకాలతో పోల్చినప్పుడు నలుపు, ఊదా, ఎరుపు రంగు పై పొరగా కలిగినటువంటి వరి రకాలలో పాలీఫినాల్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ పరిమాణంలో ఉంటాయి.నలుపు రంగు బియ్యం పై పొరలలో ఉండే దట్టమైన నలుపు రంగునిచ్చే ఆంథోసైనిన్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, సూపర్ ఫుడ్‌గా పిలవబడే బ్లూబెర్రీస్, బ్లాక్ బెర్రీస్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లతో సమానమైన పోషక విలువలను కలిగి ఉన్నట్లు ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. బీపీటీ 5204తో పోల్చితే యాంటీ ఆక్సిడెంట్లు బీపీటీ 2841 బ్లాక్ రైస్‌లో 3-4 రెట్లు ఎక్కువగా ఉన్నాయి. పాలీష్ చేయని బీపీటీ 2841 దంపుడు బియ్యంలో వంద గ్రాములకు 90.52 మిల్లీ గ్రాముల ఫినాలిక్ పదార్థాలు, వంద గ్రాములకు 110.52 మిల్లీ గ్రాముల యాంటీ ఆక్సిడెంట్ యాక్టివిటీ ఉన్నట్లు కోత బాపట్లలోని అనంతర సాంకేతిక పరిజ్ఞాన కేంద్రం ప్రయోగశాల పరీక్షల్లో వెల్లడైంది.5% పాలీష్ చేసిన బీపీటీ 2841 నల్ల బియ్యంలో కూడా వంద గ్రాములకు 90.19 మిల్లీ గ్రాముల యాంటీ ఆక్సిడెంట్ యాక్టివిటీ ఉన్నట్లు తేలింది. అదే విధంగా, పై పొట్టు మాత్రమే తొలగించిన ముడి బియ్యంలో 11.02%, పాలీష్ బియ్యంలో 6.3% మాంసకృత్తులున్నాయి. సూక్ష్మపోషకాలైన జింక్, ఇనుప ధాతువులు కూడా బీపీటీ 2841లో ఎక్కువ పరిమాణంలో ఉండటం విశేషం. యాంటీ ఆక్సిడెంట్ యాక్టివిటీ ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలను ఆహారంగా తీసుకున్నప్పుడు అవి శరీరంలో ఉత్పత్తయిన ఫ్రీరాడికల్స్‌ను సమతుల్యం చేయటం వలన పలు రకాల కేన్సర్లు, గుండె సంబంధిత సమస్య, మధుమేహం వంటి దీర్ఘకాలిక రుగ్మతలను ఎదుర్కొనే రోగనిరోధక శక్తి పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

సులువులైన చిట్కాలతో చాక్లెట్ సమోసా-అంజీర్ హల్వా

కావలసినవి: మైదా పిండి - 1 కప్పు, పంచదార పొడి 5 టేబుల్ స్పూన్లు, నెయ్యి 2 టేబుల్ స్పూన్లు, డార్క్ చాక్లెట్ పౌడర్ 1 కప్పు, పిస్తా ముక్కలు 1 టేబుల్ స్పూన్‌పంచదార పాకం అభిరుచిని బట్టి (అప్పటికప్పుడు కావాల్సినంత పంచదార, నీళ్లు పోసుకుని స్టవ్ మీద పెట్టుకోవాలి), నీళ్లు సరిపడాతయారీ: ముందుగా ఒక బౌల్‌లో మైదాపిండి, నెయ్యి, 4 టేబుల్ స్పూన్ల పంచదార పొడి, నీళ్లు పోసుకుని బాగా కలిపి.. కొద్దికొద్దిగా నీళ్లు కలుపుకుంటూ చపాతీ ముద్దలా చేసుకుని ఓ పావు గంట పాటు ఫ్రిజ్‌లో పెట్టుకోవాలి.ఈ సమయంలో ఒక బౌల్ తీసుకుని అందులో చాక్లెట్ పౌడర్, పంచదార పౌడర్, పిస్తా ముక్కలు వేసుకుని అటు ఇటుగా కలిపి.. పక్కన పెట్టుకోవాలి. పావు గంట తర్వాత ఫ్రిజ్‌లోంచి మైదా ముద్దను తీసి.. చిన్న చిన్న పూరీల్లా చేసుకుని.. ప్రతి పూరీలో కొంత చాక్లెట్ మిశ్రమం పెట్టుకుని సమోసాలా చుట్టుకోవాలి. అనంతరం రెండు స్టవ్‌లు ఆన్ చేసుకుని.. ఒకవైపు నూనె కళాయి, మరోవైపు పంచదార పాకం ఉన్న కళాయి పెట్టుకుని సమోసాలను నూనెలో దోరగా వేయించి.. వెంటనే పాకంలో వేసి తీసుకోవాలి. ఒకవేళ పాకంలో వేసుకోవడం ఇష్టం లేకుంటే చాక్లెట్ సాస్‌ని పైన గార్నిష్ చేసుకుని సర్వ్ చేసుకోవచ్చు.

అంజీర్ హల్వా కావలసినవి: డ్రై అంజీర్ 400 గ్రా.(నానబెట్టి, ముక్కలు చేసుకోవాలి) బియ్యప్పిండి/మొక్కజొన్న పిండి 5 టేబుల్ స్పూన్లు(5 టేబుల్ స్పూన్ల నీళ్లనూ జతచేసి బాగా కలుపుకోవాలి), నెయ్యి 9 టేబుల్ స్పూన్లు లేదా అంతకు మించి, పచ్చిపాలు అర కప్పు, పంచదార అభిరుచిని బట్టి, ఫుడ్ కలర్ కొద్దిగా (గ్రీన్ కలర్), యాలకుల పొడి కొద్దిగా, డ్రై ఫ్రూట్స్ ముక్కలు కొద్దిగా తయారీ: ముందుగా పాన్ లో 2 టేబుల్ స్పూన్ల నెయ్యి వేసుకుని, వేడి కాగానే.. అందులో బియ్యప్పిండి /మొక్కజొన్నపిండి మిశ్రమం వేసుకుని గరిటెతో తిప్పుతూ ఉండాలి. పాలు పోసుకుని చిన్న మంటపైన గరిటెతో తిప్పుతూ మరిగించుకోవాలి.

తర్వాత ఒక కప్పు పంచదార వేసుకుని కరిగే వరకూ గరిటెతో తిప్పుతూ ఉండాలి. అందులో అంజీర్ ముక్కలు, ఫుడ్ కలర్ వేసుకుని మధ్య మధ్యలో కొద్దికొద్దిగా నెయ్యి వేసుకుంటూ తిప్పుతూ ఉండాలి. దగ్గర పడిన తర్వాత ఒకసారి తీపి సరిపోయిందో లేదో చూసుకుని అవసరమైతే మరికొద్దిగా పంచదార వేసుకుని, మిగిలిన నెయ్యి కూడా వేసుకుని గరిటెతో కలుపుతూ దగ్గర పడే సమయంలో యాలకుల పొడి వేసుకుని స్టవ్ ఆఫ్ చేసుకోవాలి. అభిరుచిని బట్టి నచ్చిన డ్రై ఫ్రూట్స్ ముక్కలతో గార్నిష్ చేసుకోవచ్చు లేదా.. నచ్చిన ఫ్లేవర్ ఐస్ క్రీమ్‌తో కలిసి తింటే భలే రుచిగా ఉంటుంది ఈ హల్వా.

అన్వి... అన్నీ విశేషాలే!

ఏడాదిలోపు పిల్లలు పాకుతూ, పడుతూ లేస్తూ నడవడానికి ప్రయత్నిస్తూ పసి నవ్వులు నవ్వుతారు. వచ్చీరాని మాటలను పలుకుతూ ముద్దు లొలికిస్తుంటారు. "దాదాపు ఈ వయసువారంతా ఇలానే ఉంటారనుకుంటే మీరు పొరపడినట్లే. ప్రతిభకు వయసుతో సంబంధంలేదు. మాలాంటి చిచ్చర పిడుగులు బరిలో దిగితే అచ్చెరువు చెందాల్సిందే" అంటోంది అన్వి విశేష్ అగర్వాల్. రెండున్నరేళ్ల వయసున్న అన్వి తన పెయింటింగ్స్‌తో ఏకంగా గిన్నిస్‌బుక్ రికార్డుల్లోకి ఎక్కింది. రెండేళ్లకే ఈ రికార్డు సాధిస్తే ఇక పెద్దయ్యాక ఇంకెన్ని అద్భుతాలు చేస్తోందో అని అవాక్కయ్యేలా చేస్తోంది చిన్నారి అన్వి. భువనేశ్వర్‌కు చెందిన అన్వి విశేష్ అగర్వాల్ 72 చిత్రాలను గీసి అతి చిన్నవయసులో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు సంపాదించుకుంది. ఎక్కువ సంఖ్యలో పెయింటింగ్స్ వేసిన అతిపిన్న వయస్కురాలుగా నిలిచి లండన్, ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్'లో చోటు దక్కించుకుంది. రెండున్నరేళ్ల పాప ఇన్ని రికార్డులు సాధించిందంటే చాలా విచిత్రంగా ఉన్నప్పటికీ ఇది అక్షరాలా నిజం. అన్వి పెయింటింగ్ జర్నీ కేవలం తొమ్మిది నెలల వయసులోనే జరగడం విశేషం. అప్పటినుంచి పెయింటింగ్స్ వేస్తూనే ఉంది."మ్యాగ్నెంట్, పెండులమ్, కలర్స్ ఆన్ వీల్స్, రిఫ్లెక్షన్ ఆర్ట్, హెయిర్ కాంబ్ టెక్చర్, రీ సైక్లింగ్ ఓల్డ్ టాయిస్, హ్యూమన్ స్పైరోగ్రఫీ, దియా స్ప్రే పెయింటింగ్, బబుల్ పెయింటింగ్" వంటి 37 రకాల పెయింటింగ్ టెక్నిక్స్‌ను ఆపోశన పట్టింది. పెయింటింగేగాక పంతొమ్మిది నెలల వయసు నుంచే స్పానిష్ భాషలో మాట్లాడడం ప్రారంభించింది. 42 అక్షర మాల శబ్దాలను స్పష్టంగా పలుకుతూ 'ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్'లో చోటు దక్కించుకుంది. అత్యంత అరుదైన చిన్నారులు మాత్రమే ఇవన్నీ చేయగలుగుతారు.అన్నట్లు అన్వి అందర్నీ అబ్బురపరుస్తోంది.

పీయూష్, ఆమ్‌కా పన్నా, జల్‌జీరాతో కడుపు చల్లగా..

మహారాష్ట్ర, గుజరాత్ ప్రాంతాల్లో వేసవిలో 'పీయూష్' అనే పానీయాన్ని విరివిగా తాగుతారు. దాదాపు దీని తయారీ లస్సీ మాదిరిగానే ఉంటుంది. బాగా చిలికిన పెరుగులో పంచదారతో పాటు శ్రీఖండ్ అనే సంప్రదాయ మిఠాయిని, జాజికాయ పొడి, ఏలకుల పొడి వంటివి చేర్చడం వల్ల దీని కాస్త విలక్షణమైన రుచి ఏర్పడుతుంది. 'పీయూషం' అంటే అమృతం అనే అర్థం ఉంది. 'పీయూష్' పానీయం అమృతసమానంగా ఉంటుందని మరాఠీ, గుజరాతీ ప్రజలు చెబుతారు.ఉత్తరాది రాష్ట్రాల్లో జల్‌జీరా, ఆమ్ కా పన్నా, ఖస్‌ఖస్, రూహ్ అఫ్జా వంటి సంప్రదాయ పానీయాలను వేసవిలో విరివిగా వినియోగిస్తారు. జీలకర్ర, మిరియాలు వంటివి కలిపి తయారుచేసే జల్‌జీరాను సాధారణంగా భోజనానికి ముందు సేవిస్తారు. దీనివల్ల అలసట తీరి, ఆకలి పుడుతుందని, జీర్ణశక్తి మెరుగుపడుతుందని చెబుతారు. పచ్చి మామిడికాయలతో తయారుచేసే ఆమ్ కా పన్నా, వట్టివేళ్లు, గసగసాలు కలిపి తయారుచేసే ఖస్‌ఖస్ పానీయాలను కొన్ని ప్రాంతాల్లో ఇష్టంగా సేవిస్తారు. గులాబీరేకుల కషాయానికి చక్కెర పాకాన్ని జోడించి తయారు చేసే 'రూహ్ అఫ్జా'తో నేరుగా షర్బత్ తయారు చేసుకోవడమే కాకుండా, దీనిని లస్సీ, మిల్క్‌షేక్, ఐస్‌క్రీమ్‌ల వంటి వాటిలోనూ అదనపు రుచికోసం ఉపయోగిస్తారు. ఘజియాబాద్‌కు చెందిన హఫీజ్ అబ్దుల్ మజీద్ అనే యునాని వైద్యుడు శతాబ్ది కిందట రూపొందించిన 'రూఫ్ అఫ్జా' భారత ఉపఖండమంతటా విరివిగా వినియోగంలో ఉంది. కొన్ని ప్రాంతాల్లో చందనం పొడి, కుంకుమపువ్వు, పంచదార, నిమ్మరసం కలిపి తయారు చేసే చందన షర్బత్‌ను కూడా వేసవి పానీయంగా సేవిస్తారు. ఇవన్నీ ఆరోగ్యానికి ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా, వేసవితాపాన్ని తీర్చడంలో బాగా దోహదపడతాయి. ఈ వేసవిలో మీరూ వీటి రుచులను ఆస్వాదించండి.

తల తిరగడం కూడా గుండె వైఫల్యానికి సంకేతమే!

మారుతున్న జీవనశైలి కారణంగా ప్రస్తుతం చాలామంది అధిక బీపీతో బాధపడుతున్నారు. దీనిని ఆహారంతోనే అదుపు చేయవచ్చు. గుమ్మడి గింజల్లో ఎన్నో పోషకాలు ఉంటాయి. వీటిని తినడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. పొటాషియం, మెగ్నీషియం ఇందులో ఎక్కువగా ఉంటాయి. ఇవి రక్తపోటును అదుపులో ఉంచుతాయి. చేపలలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఇవి మన హృదయాన్ని ఫిట్‌గా ఉంచుతాయి. రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి.

మీకు తెలుసా?

తల తిరగడం కూడా గుండె వైఫల్యానికి సంకేతం. డీ హైడ్రేషన్ వల్ల మైకం వచ్చి గుండె పనిచేయదు. గొంతు లేదా దవడలో నొప్పి కూడా గుండెపోటుకు సంకేతం. అయితే అన్ని నొప్పులు గుండెనొప్పులకి కారణమని చెప్పలేం. కొన్నిసార్లు ఇది జలుబు లేదా సైనస్ కారణంగా వస్తుంది.కానీ కొన్నిసార్లు ఛాతీ నొప్పి గొంతు నుంచి దవడకు వ్యాపిస్తుంది. ఇది చాలా ప్రమాదం. మీరు చాలా త్వరగా అలసిపోయినట్లనిపిస్తే బలహీనతగా భావించకండి. ఎందుకంటే ఇది కూడా గుండెపోటుకు కారణమయ్యే లక్షణాలలో ఒకటని గుర్తుంచుకోండి.

చెమట కాయలా?

చందనం పొడి, వట్టివేళ్ల పొడిని రోజ్‌వాటర్‌లో కలిపి..

ఎండలు మండుతున్నాయి. దీంతో విపరీతమైన చెమట, దురదలతో చాలా ఇబ్బంది పడిపోతుంటారు. చర్మం తన మృదుత్వాన్ని కూడా కోల్పోతుంది. చెమటకాయలు దురదకు కారణమై, చికాకు, ఆయా భాగాలలో మంట, నొప్పికి దారితీస్తాయి. అతిగా చెమట పట్టే వారిలో వీటి సమస్య మరింత ఎక్కువగా ఉంటుంది.సాధారణంగా నుదుటిపై, ముఖం, మెడ, వీపు, ఛాతీ, తొడల మీద చెమట కాయలు వస్తుంటాయి. వీటి తీవ్రత ఎక్కువైతే చర్మం ఎర్రపొక్కులుగా మారటం, గోకటం వల్ల చర్మం చిట్లి రక్తం కారడం జరుగుతుంది. కొన్ని చిట్కాలతో కొంత ఉపశమనం పొందవచ్చు. అవేంటో చూద్దాం. ?రెండు పూటలా స్నానం చేస్తూ శరీరాన్ని శుభ్రంగా వుంచుకోవాలి. చెమట ఎక్కువగా పట్టినప్పుడు స్నానం చేయడం, లేదా తడి వస్త్రంతో శరీరాన్ని తుడవడం తప్పనిసరి. వదులుగా ఉండే పల్చని కాటన్ వస్త్రాలు వేసుకోవాలి. నీళ్లు బాగా తాగాలి. దాంతో శరీరం చల్లగా ఉంటుంది. వీలైనంత వరకు ఎండలోకి వెళ్లకుండా చూసుకోవాలి.స్నానం చేసే నీటిలో గుప్పెడు మల్లెపూలు, జాజిపూలు లేదా వట్టివేళ్ల చూర్ణం వేసి గంటసేపు నాననిచ్చి, ఆ నీటితో స్నానం చేయడం మంచిది. ఇటువంటి స్నానం శరీరాన్ని చల్లగా ఉంచుతుంది.వంటినిండా చెమటకాయలు వచ్చినప్పుడు గంధం ముద్దని పేలిన చోట పల్చని పూతలా వేసుకుంటే, మంట, దురద తగ్గుతాయి. ఇందులో కర్పూరాన్ని కలిపి పేలిన చోట లేపనంలా రాసినా కూడా సమస్య అదుపులోకి వస్తుంది. మార్కెట్లో లభ్యమయ్యే గంధం పొడిలో సహజత్వం ఉండదు. అందుకే గంధపు చెక్కని సానపై అరగదీసి, దాన్ని వాడటం శ్రేయస్కరం.చందనం పొడి, వట్టివేళ్ల పొడిని రోజ్‌వాటర్‌లో కలిపి పల్చని లేపనంలా చెమట కాయలపై రాసినా మంచిదే. కలబంద గుజ్జుని రాసుకున్నా కూడా చెమటకాయల నుంచి ఉపశమనం కలుగుతుంది. తాటి ముంజెలలోని నీటిని చెమట కాయలపై రాసి, ఆరిన తర్వాత శుభ్రమైన వస్త్రంతో మృదువుగా తుడిచేయాలి. పుచ్చకాయ, కర్బూజా, కీరదోస, ముంజెలు, కొబ్బరి నీళ్లు, నిమ్మరసం, పల్చని మజ్జిగ... వంటి చలువచేసే పదార్థాలు వీలైనంత ఎక్కువగా తీసుకోవాలి. కారం, గరం మసాలా, నూనెలో వేయించిన పదార్థాలకు దూరంగా ఉండాలి.

అబ్బాయిలూ.. 'ప్రెట్టీ ఈజ్ నాట్ ఎవ్రీథింగ్'

మనసును తాకండి. అందమే అంతా కాదు. అబ్బాయిలూ.. 'ప్రెట్టీ ఈజ్ నాట్ ఎవ్రీథింగ్'. ఆశల్ని తుంచేయకండి. నవ్వుల్ని ఆర్పేయకండి. అమ్మాయిల్ని.. జబ్బున పడేయకండి. కొత్త కొరియన్ 'పాప్'! గర్ల్ బ్యాండ్ పాడుతోంది. ప్రపంచం ఇష్టంగా వింటోంది. "నీ కళ్ల ముందే కూలిపోతున్నా.. పాతాళంలోకి జారిపోతున్నా.. అయినా రెండు చేతులతో నా ఆశను పట్టుకుని పైకి ఎగబాకుతున్నా."పాడుతున్నారు 'బ్లాక్‌పింక్' గర్ల్స్. "నన్ను చూడు, నీకు ఏమనిపిస్తోంది?" అని.. కొనసాగింపుగా అడుగుతున్నారు జెన్నీ, జిసూ, లిసా, రోజ్. ఎవరిని అడుగుతున్నారు! ఆడపిల్లకు ఆశలు కల్పించి పారిపోయే మగధీరుడొకడు ఉంటాడు కదా, అతడిని.కొరియన్ గర్ల్ పాప్ బ్యాండ్ 'బ్లాక్‌పింక్' కొత్త ఆల్బమ్ 'ది అల్బమ్' లోని ఎనిమిది పాటల్లో ఒకటైన 'హౌ యు లైక్ దట్' లోని కూలిన ఆశల గీతమిది. అక్టోబర్ 2న ఈ నలుగురమ్మాయిల బ్యాండ్ విడుదల చేసిన 'ది ఆల్బమ్' అక్టోబర్ 26 నాటికి ప్రపంచవ్యాప్తంగా 10 లక్షల 20 వేల కాపీలకు పైగా అమ్ముడై చరిత్ర సృష్టించింది. దక్షిణ కొరియా అంటే ఇంతవరకు ఆ ఏడుగురు అబ్బాయిల బి.టి.ఎస్. బాయ్ బ్యాండ్ మాత్రమే. వారే పాప్ హీరోలు, వారే పాప్ కింగులు. ఇప్పుడీ గర్ల్ బ్యాండ్ 'బ్లాక్‌పింక్' ధాటికి ఆ ఏడుగురు 2013 నుంచీ నిర్మించుకుంటూ వస్తున్న 'పాప్' లోక దుర్భేద్య మహా సామ్రాజ్యం బీటలు వారబోతున్న దృశ్యం లీలగా ఆవిష్కృతం కాబోతున్నట్లే ఉంది. బ్లాక్‌పింక్ వరుసగా మూడో వారం 'బిల్‌బోర్డ్ 200' లిస్టులో తొలి పదిస్థానాలలో ఉంటూ వస్తోంది! ఆల్బమ్'లోని రెండో ట్రాక్ 'ది ఐస్ క్రీమ్'! 'దాహంగా ఉన్నట్లున్నావు.. కొంచెం దగ్గరకు రా..' అని కోన్‌ల లా మూతిని తెరిచి మూడు నిముషాల మూడు సెకన్లలో అబ్బాయిల్ని ఫ్రీజ్ చేసేసే బ్లాక్‌పింక్ గర్ల్స్.. మూడో

ట్రాక్ 'ప్రెట్టీ శావేజ్'లో 'బాయ్స్.. మేం వైలెంట్‌గానే ఉంటాం. తట్టుకోగలిగితే ఉండండి' అని కొంచెం రూడ్‌గానే చెబుతారు. 'రూడ్ కాదు, అందరికన్నా రూడ్' అని ఇప్పటికే, ఈ నాలుగేళ్లలో ఈ నలుగురు పిల్లలకు పేరొచ్చేసింది! 2016లో ప్రారంభించారు బ్లాక్‌పింక్ పాప్ బ్యాండ్‌ని. ఈ ఎనిమిది ట్రాక్‌లకు ముందు ఐదు సింగిల్స్ ఉన్నాయి. అసలు వాటితోనే వాళ్లేమిటో చూపించారు.ఆ ఎనర్జీని తట్టుకోవాలంటే మళ్లీ వాళ్ల దగ్గరికే వెళ్లాలి 'ది ఐస్ క్రీమ్' కోసం! మొత్తం 174 సౌత్ కొరియన్ గర్ల్ గ్రూప్స్ ఉన్నాయి. వాటిల్లో పది లక్షల ఆల్బమ్ కాపీలు అమ్ముడై రికార్డు నెలకొల్పిన తొలి బ్యాండ్ 'బ్లాక్‌పింక్'! ఏమిటి బ్లాక్‌పింక్ అంటే?! ఈ అమ్మాయిలు కల్పించిన అర్థం.. 'అందమే అంతా కాదు' అని! అమ్మాయిల్ని అందమైన పింక్ గులాబీతో పోలుస్తాం. 'అందాన్నే చూడకండి' అంటూ పింక్‌కి బ్లాక్‌ని జోడించి బ్లాక్‌పింక్ అని తమ బ్యాండ్‌కి పేరు పెట్టుకున్నారు. బ్లాక్‌పింక్ అని కాకుండా, పింక్‌బ్లాక్ అంటే మళ్లీ అది బ్లాక్‌కి పింక్ అందాన్ని అంటు కట్టినట్లు. అందుకే బ్లాక్‌ని ముందుకు తీసుకున్నారు. తెలివైన అమ్మాయిలే.'లవ్‌సిక్ గర్ల్స్' ఐదో ట్రాక్. అమ్మాయిల్ని ప్రేమ సతాయింపులు ఎంత జబ్బున పడేస్తాయో చూడండి. 'ప్రేమ మనల్ని వలపన్ని కిటికీలు లేని గదిలో బంధించింది. ప్రతిసారీ బాధిస్తోంది. గుండెలు పగిలి ఏడ్చేలా చేస్తోంది. చివరికి ఏడుపు కూడా రానంతగా మొద్దుబారుతున్నాం.." అని పాడతారు. 'బెట్ యు వాన్నా', 'క్రేజీ ఓవర్ యు', 'లవ్ టు హేట్ మీ', 'యూ నెవర్ నో' మిగతా నాలుగు ట్రాక్స్. 'ఎక్కడికెళదామో చెప్పు, అన్నీ సర్దుకుని నేనే నీ దగ్గరకు వచ్చేస్తాను..' (బెట్ యు వాన్నా), 'నువ్వంటే నాకు పిచ్చి. నీ మనసులోనూ నేను ఉన్నానని తెలుసు. అయినా కానీ నువ్వు గీసుకున్న గీతను దాటి రానులే' (క్రేజీ ఓవర్ యు), 'నెగిటివ్ డేస్, నెగిటివ్ నైట్స్.బేబీ యు ఆర్ వేస్టింగ్ ఆల్ యువర్ టైమ్' (లవ్ టు హేట్ మీ), 'నేను ప్రకాశవంతంగా నవ్వుదామని ప్రయత్నించిన రోజు.. చీకటి మరింతగా గాఢమైన నన్ను మింగేయాలని చూస్తుంటుంది ఎందుకనో..' (యూ నెవర్ నో).. అని జెన్నీ, జిసూ, లిసా, రోజ్.. అమ్మాయిలు ఎంతగా ప్రేమిస్తారో, ఆ ప్రేమ వల్ల అంతగా హర్ట్ అవుతూ ఉంటారని 'ది అల్బమ్' ట్రాకులలో పాడతారు. 'ప్రెట్టీ ఈజ్ నాట్ ఎవ్రీథింగ్' అని చెబుతారు. అందుకే 'బ్లాక్‌పింక్' ఇంతగా హిట్ అయినట్లుంది

మొలకలు తింటే ఇమ్యునిటీ తొందరగా పెరుగుతుంది

- కంటి చూపు సమస్యలకూ మంచిదే

రాత్రి నానబెట్టి తెల్లారాక మూట కట్టి ఉంచాలి. రెండో రోజు తెరిచి చూస్తే మొలకలు వస్తాయి. వీటిలోద్దున్నే పెసలు, శెనగలు వంటి మొలకెత్తిన గింజలు తినడం వల్ల చాలా ఉపయోగాలున్నాయి. మొలకెత్తిన గింజల్లో ప్రొటీన్, మెగ్నీషియం, ఫాస్ఫరస్, మాంగనీస్, ఫోలేట్, విటమిన్- సి, విటమిన్- కె సరిపడినన్ని ఉంటాయి. మన బాడీకి చాలా అవసరం అయిన యాంటీ ఆక్సిడెంట్లు, అమైనో యాసిడ్స్ ఉంటాయి.పొద్దున్నే తినడం వల్ల ఎక్కువ ఆకలి వేయదు. దీంతో మధ్యాహ్నం భోజనం తక్కువగా తింటాం. బరువు తగ్గాలనుకున్నవాళ్లకి ఈ మొలకల డైట్ బాగా ఉపయోగ పడుతుంది. డైజేషన్ సమస్యలున్నవాళ్లకిమొలకలు మెడిసిన్‌లా పనిచేస్తాయి. ఇందులో ఇనుము, క్యాల్షియం, జింక్ వంటివి పుష్కలంగా ఉంటాయి. వీటిలో ఉండే ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్లు రక్తనాళాల్లో చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తాయి. డయాబెటిస్ తో బాధపడుతున్న వాళ్లకి మంచి ఫుడ్. మొలకలు రెగ్యులర్ గా తినటం వల్ల మెదడుకు బ్లడ్ సర్క్యులేషన్ సరిగా ఉంటుంది. డిప్రెషన్ లో ఉన్న వాళ్లు మొలకలను రెగ్యులర్ ఫుడ్ మెనులో చేర్చుకుంటే మంచిది.మొలకల్లో ఇమ్యూనిటీ పవర్ ని పెంచే గుణాలున్నాయి, మొలకల్లోని విటమిన్ సి తెల్ల రక్తకణాలను యాక్టివ్ గా చేస్తుంది.విటమిన్ ఎ కంటిచూపును బాగుచేస్తుంది.కంటి సమస్యలకు మొలకలు తింటే దివ్య ఔషధంలా ఉపయోగపడుతుంది.పచ్చిగా తింటే గ్యాస్ ట్రబుల్ వస్తుందని.. తేన్పులు వస్తున్నాయనుకునే వారు మొలకలను

మీకు తగ్గ బైకేనా?

అందరికీ బండి అవసరమే! కానీ కొనేటప్పుడు కొన్ని విషయాలు పరిగణనలోకి తీసుకోవాలి. కమ్యూటర్ బైక్‌తో లాంగ్‌టూర్‌కి వెళ్లాలంటే కుదురుతుందా? ఆఫ్‌రోడ్డు కోసమే తయారైన వాటిని తారురోడ్డుపై చక్కర్లు కొట్టిస్తే లాభమేంటి? అందుకే.. టూవీలర్ కొనేముందే ఇవి గమనించాలి.

ఏ రకం?: కమ్యూటర్లు, క్రూజర్లు, స్పోర్ట్ బైక్‌లు, టూరర్‌లు, స్ట్రీట్ బైక్‌లంటూ విపణిలో రకరకాలైనవి అందుబాటులో ఉన్నాయి. బండి కొనేముందే వాటి పనితీరు ఎలా ఉంటుందో తెలుసుకోవాలి. ఎవరికి ఏవి నప్పుతాయో సమాచారం సేకరించాలి.

వాడుకునే సమయం: కొందరు రోజులో ఎక్కువదూరం ప్రయాణిస్తారు. ఇంకొందరు వారానికోసారైనా బండి బయటికి తీయరు. ఇలాంటప్పుడు వాడే సమయానికి అనుగుణంగా ఎంపిక ఉండాలి. అత్యధిక దూరం ప్రయాణించేవారు ఎక్కువ మైలేజీ ఇచ్చే బండికి ఓటేయాలి. తక్కువ తిరిగేవారు మంచి ఫీచర్లు, సౌకర్యాలు చూడాలి. నిర్వహణ ఖర్చులూ లెక్కేయాలి.ఇ ఇంజిన్ ఏది?: 100సీసీ నుంచి 500సీసీ ద్విచక్రవాహనాలు అందుబాటులో ఉన్నాయి. మంచి పికప్ కావాలంటే ఎక్కువ సీసీవి ఎంచుకోవాలి. మైలేజీ ముఖ్యం అనుకుంటే తక్కువ వాటితో వెళ్లిపోవచ్చు. **శరీరానికి తగ్గట్టు:** ఆరడుగుల ఆజానుబాహుడు వంద సీసీ కమ్యూటర్ బైక్ మీద కూర్చుంటే బాగుండదు. బక్కపల్చని కుర్రాడు భారీ టూవీలర్ నడిపితే నప్పదు. సౌకర్యవంతంగానూ ఉండవు. బండి కొనేటప్పుడు పర్సనాలిటీకి తగ్గవి ఎంచుకోవడం ముఖ్యం. **కొత్తదా, పాతదా?:** ద్విచక్రవాహనం కొనడం ఎవరికైనా మరపురాని విషయమే. కొత్తది కొనాలా? పాతది తీసుకోవాలా? అనేదే మొదటి సందేహం. బ్రాండ్ న్యూ అయితే రైడింగ్ సాఫీగా సాగిపోతుంది. చాలా ఫ్లస్‌పాయింట్లు ఉంటాయి. ధర కూడా ఎక్కువే. భరించగలిగే స్తోమత లేకపోతే మంచి కండిషన్‌లో ఉన్న పాతది ఎంపిక చేసుకోవాలి.ఇ సర్వీస్ సంగతి: కొన్ని బ్రాండ్లు స్టైలిష్‌గా ఉంటాయి. రైడింగ్ బాగుంటుంది. సర్వీసింగ్ సెంటర్లు తక్కువ. విడిభాగాలు మార్కెట్లో అంత

ఇవి తింటున్నారా? అయితే మీ లివర్ జాగ్రత్త!



'తినేది మీరు.. తాగేది మీరు'.. 'అంత్య నిష్ఠూరం కంటే ఆది నిష్ఠూరం మేలు' ఇవి సామెతలు మాత్రమే కాదు.. అక్షర సత్యాలు. సరైన ఆహార నియమాలు పాటించకపోతే తర్వాత చాలా బాధ పడాల్సి ఉంటుంది. ఫ్యాటీ లివర్ వంటి అనారోగ్య సమస్యలు వస్తుంటాయి. కాలేయంలో కొవ్వు శాతం పెరిగిపోవడాన్ని ఫ్యాటీ లివర్ అంటారు. ఫలితంగా కాలేయం పనితీరు మందగిస్తుంది. కొన్ని ఆహార పదార్థాలకు దూరంగా ఉంటే దీనిని నియంత్రించవచ్చు.

మద్యం : ఫ్యాటీ లివర్, కాలేయ సంబంధిత వ్యాధులకు ప్రధాన కారణం మద్యం సేవించడం. ఎక్కువ మోతాదులో మద్యం తీసుకోవడం వల్ల కాలేయంలో కొవ్వు పేరుకుపోతుంది. ఇది తీవ్రమైన దుష్పరిణామాలకు దారితీస్తుంది. మితంగా మద్యం సేవించడం మంచిదేనని కొందరు చెప్పినా, దానికి

దూరంగా ఉండటమే ఉత్తమం.

తీపి పదార్థాలు : చక్కెరతో తయారు చేసిన పిండి పదార్థాలను ఎక్కువగా తింటే ఊబకాయం వస్తుంది. అలాగే రక్తంలో చక్కెర శాతం ఎక్కువైతే శరీరం, కాలేయంలో కొవ్వు శాతం పెరిగిపోతుంది. భయంకరమైన డయాబెటిస్ బారిన పడతారు. మీ తీపి కోరికలను పండ్ల రూపంలో ఆస్వాదించండి. చక్కెరతో

తయారు చేసే పదార్థాలకు వీలైనంత దూరంగా ఉండండి.

వేయించిన పదార్థాలు : మసాలాలతో వేయించిన ఆహారంలో కొవ్వు, కేలరీలు అధికంగా ఉంటాయి.

వీటిని ఎక్కువగా తీసుకుంటే శరీరంలో కొవ్వు పెరిగిపోతుంది. వీటికి ప్రత్యామ్నాయంగా కాల్చిన, ఉడకబెట్టిన ఆహారాన్ని తీసుకోవడం మంచిది.

ఉప్పు : ఉప్పును ఎక్కువగా వినియోగిస్తే రక్తపోటు పెరగడంతో పాటు, కాలేయం పనితీరు దెబ్బతింటుంది. రోజుకు 1500 మిల్లీ గ్రాములకు

మించి ఉప్పు తీసుకోవడంతో వృద్ధులకు రక్తపోటు, కాలేయం, గుండె సంబంధిత సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. మొదట్లో ఉప్పును తక్కువగా

వాడటం ఇబ్బందికరంగా ఉన్నా.. తరువాత అలవాటైపోతుంది.

పాలిష్ బియ్యం : నాణ్యంగా కనపడటానికి చాలామంది వ్యాపారులు ముడి బియ్యాన్ని అనేక సార్లు పాలిష్ చేస్తారు. దీంతో బియ్యంపైన ఉండే ఫైబర్ పోతుంది. ఇటువంటి బియ్యంతో తయారు చేసిన ఆహారాన్ని తీసుకోవడం మంచిది కాదు. ఇది జీర్ణమైనప్పుడు రక్తంలో చక్కెర లవణాలు అమాంతం పెరిగిపోతాయి.

సోడా, పళ్ల రసాలు : సోడా, పళ్ల రసాలలో శుద్ధి చేసిన చక్కెర, ఫ్రక్టోజ్ ఉండవు. ఇవి కాలేయ

సంబంధిత వ్యాధులకు కారణమవుతాయి. దీనికి ప్రత్యామ్నాయంగా కూరగాయలు, పండ్లను తీసుకోవడం మంచిది. అలాగే వంద శాతం పండ్లు, స్వచ్ఛమైన నీటితో తయారు చేసిన రసాలను తీసుకోవచ్చు. నిమ్మరసం ఆరోగ్యానికి మంచిది.

ఫాస్ట్ ఫుడ్ : వీటిని త్వరగా తయారు చేసుకోవచ్చు. మరింత రుచిగా కూడా ఉంటాయి. అయినప్పటికీ వీటి కారణంగా శరీరంలో కేలరీలు, కొవ్వు శాతం పెరిగిపోతుంది. గుండె, కాలేయ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉంది.

రాజ్మా రైస్

కావాల్సిన పదార్థాలు : రాజ్మా గింజలు : ఒక కప్పు, బియ్యం : మూడు కప్పులు, తరిగిన క్యాబేజీ, క్యాప్సికమ్ : ఒక్కో కప్పు చొప్పున, పచ్చి మిర్చి : ఆరు, జీలకర్ర : అర టీ స్పూన్,ఆవాలు : పావు టీ స్పూన్, తరిగిన కొత్తిమీర : అర కప్పు, కరివేపాకు : రెండు రెమ్మలు, నిమ్మరసం : ఒక టీ స్పూన్, నూనె : రెండు టేబుల్ స్పూన్లుపసుపు : చిటికెడు, అజినోమోటో : చిటికెడుఉప్పు : తగినంత తయారు చేసే విధానం: రాజ్మా గింజలను ఒకరోజు ముందుగానే నానబెట్టుకోవాలి. మరుసటి రోజు ఆ గింజలను శుభ్రంగా కడిగి కుక్కర్లో నీళ్లు, కొద్దిగా ఉప్పు వేసి ఉడికించుకోవాలి. బియ్యాన్ని కూడా పావుగంట సేపు నానబెట్టుకొని, కొద్దిగా ఉప్పువేసి అన్నం వండుకోవాలి. బియ్యం ఉడుకుతుండగానే పావు టీస్పూన్ నూనె వేస్తే, అన్నం పొడిగా వస్తుంది. ఆ తర్వాత ఒక మందపాటి మూకుడు తీసుకొని, నూనెపోసి వేడి చేసుకోవాలి. అందులో తరిగిన మిర్చి, జీలకర్ర, ఆవాలు, పసుపు, కరివేపాకు, తరిగిన క్యాబేజీ, క్యాప్సికమ్, అజినోమోటో వేసుకొని కాసేపు వేయించాలి. ఆ తర్వాత ఉడకబెట్టిన రాజ్మా గింజలు, కాస్తంత ఉప్పువేసి బాగా కలపాలి. మూకుడుపై మూతపెట్టి, సన్నని మంటమీద నాలుగైదు నిమిషాలపాటు ఉడకనివ్వాలి. ఆ తర్వాత ఉడికించి పెట్టుకున్న అన్నం అందులో వేసి, బాగా కలుపుకోవాలి. చివరగా నిమ్మరసం,

పిల్లల్లో రోగ నిరోధక శక్తిని పెంచే ఆహారాలివే..!

హైదరాబాద్ : చిన్నారులకు సహజంగానే రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. అందుకనే వారికి త్వరగా వ్యాధులు వస్తాయి. ముఖ్యంగా ఈ సీజన్‌లో దగ్గు, జలుబు, జ్వరం వస్తుంటాయి. అయితే మన ఇంట్లో ఉండే సహజ సిద్ధమైన పదార్థాలను వారికి రోజూ తినిపిస్తే చాలు.. దాంతో వారి రోగ నిరోధక శక్తి పెరిగి వ్యాధులు రాకుండా ఉంటాయి. మరి ఆ పదార్థాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందామా..!

1. పెరుగు : చిన్నారులకు నిత్యం పెరుగును కచ్చితంగా తినిపించాలి. దీంతో వారి శరీరంలో ఉండే చెడు బాక్టీరియా నశిస్తుంది. జీర్ణక్రియ సాఫీగా జరుగుతుంది. పెరుగులో ఉండే కాల్షియం పిల్లల ఎముకలను దృఢంగా చేస్తుంది.

2. నిమ్మజాతి పండ్లు : నిమ్మజాతికి చెందిన నారింజ, బత్తాయి తదితర పండ్లను చిన్నారులకు ఇవ్వడం వల్ల వాటిలో ఉండే విటమిన్ సి పిల్లల్లో రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దగ్గు, జలుబు, జ్వరం వంటి శ్వాసకోశ వ్యాధులను రాకుండా చూస్తుంది.

3. నట్స్ : పిల్లలకు రోజూ జీడిపప్పు, బాదం, పిస్తాపప్పు తదితర నట్స్‌ను తినిపించడం వల్ల వాటిలో ఉండే పోషకాలు వారిలో రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. అలాగే పిల్లలు బలంగా తయారవుతారు. వారికి సంపూర్ణ పోషణ లభిస్తుంది. అనారోగ్యాలు రాకుండా ఉంటాయి.

4. క్యారెట్లు : పిల్లలకు విటమిన్ ఎ, జింక్ సమృద్ధిగా లభించాలంటే వారికి నిత్యం క్యారెట్లను తినిపించాలి. వీటితో కంటి చూపు

హ్యాట్రిక్ కాంబినేషన్..

– ది ప్యారడైజ్ స్టన్నింగ్ వార్త షేర్ చేసిన నాని



టాలీవుడ్ న్యాచురల్ స్టార్ నాని అభిమానులను ఎంటర్‌టైన్ చేసేందుకు వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి దసరా ఫేం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో నటిస్తోన్న ది ప్యారడైజ్ 2 ప్రాజెక్టుగా వస్తోన్న ఈ మూవీకి సంబంధించి ఆసక్తికర విషయం షేర్ చేసింది నాని టీం. ఈ చిత్రానికి పాపులర్ మ్యూజిక్ కంపోజర్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించబోతున్నాడు. ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. మా హ్యాట్రిక్ కాంబినేషన్.. అనిరుధ్‌కు స్వాగతం అంటూ ట్వీట్ చేశాడు నాని. ఇప్పటికే నాని–అనిరుధ్ కాంబోలో వచ్చిన జెర్సీ, గ్యాంగ్ లీడర్ సినిమాలు మంచి టాక్ తెచ్చుకున్నాయని తెలిసిందే. ఇక హ్యాట్రిక్ సినిమా ఎలా ఉండబోతుందోనని అప్పుడే చర్చించుకోవడం మొదలుపెట్టారు నెటిజన్లు, మూవీ లవర్స్. ఈ మూవీని ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌లో దసరా ఫేం సుధాకర్ చెరుకూరి తెరకెక్కిస్తున్నారు. హింస, రక్తపాతం, తుపాకులు. గ్లోరీ, ఒక మనిషి.. అంటూ ఇప్పటికే నాని– శ్రీకాంత్ ఓదెల టీం విడుదల చేసిన లుక్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ చిత్రంలో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు మెయిన్ విలన్‌గా కనిపించబోతున్నాడని వార్తలు వస్తుండగా.. దీనిపై నాని టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

నాని మరోవైపు హిట్ ఫేం శైలేష్ కొలను డైరెక్షన్‌లో మూడో పార్ట్ హిట్ 3 కూడా చేస్తుండగా.. ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది.

అంకుల్ అని పిలవొద్దన్నారు

చిరకాల మిత్రుడు ఆంటోనిని పెళ్లాడి, వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టింది అందాలభామ కీర్తిసురేశ్. ఓ వైపు భార్యగా బాధ్యతలను నిర్వహిస్తూనే, మరోవైపు సినిమాల్లోనూ బిజీగా ఉన్నది. ఇటీవలే 'బేబీజాన్'తో బాలీవుడ్ ప్రేక్షకుల్ని కూడా పలకరించింది. ఇదిలావుంటే.. రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో కెరీర్ తొలినాళ్ల జ్ఞాపకాలను నెమరువేసుకున్నది కీర్తి సురేష్. ఆమె మలయాళంలో బాలనటిగా కెరీర్ మొదలుపెట్టిన విషయం తెలిసిందే. మలయాళ అగ్రనటుడు దిలీప్ హీరోగా నటించిన 'కుబేరన్'(2002) సినిమాలో కూడా ఆమె బాలనటిగా నటించింది. ఆ రోజుల్ని కీర్తి గుర్తు చేసుకుంటూ.. 'కథ రీత్యా ఆ సినిమాలో దిలీప్ ముగ్గురు పిల్లల్ని దత్తత తీసుకుంటారు. వారిలో నేను ఒకదాన్ని. షూటింగ్ టైమ్‌లో దిలీప్‌సార్‌ని 'అంకుల్' అని పిలిచేదాన్ని. ఆ తర్వాత కొన్నేళ్లకు హీరోయిన్ అయ్యాను. 'రింగ్ మాస్టర్'(2014)లో దిలీప్‌సార్‌కు జోడీగా నటించే ఛాన్స్ వచ్చింది. హీరోయిన్‌గా అది నా రెండో సినిమా. 'రింగ్ మాస్టర్'లో నాది ఆయన గాళ్‌ఫ్రెండ్ క్యారెక్టర్ అని తెలియగానే, దిలీప్ నన్ను పిలిచి, 'చిన్నప్పుడు అంకుల్ అని పిలిచేదానివి. ఇప్పుడు మాత్రం అలా పిలవకు. కావాలంటే 'చేట్ట'(అన్నయ్య) అని పిలువు.' అని అన్నారు. నేను వెంటనే 'సరే చేట్టా..' అనేశాను. 'రింగ్ మాస్టర్' హీరోయిన్‌గా నా తొలి హిట్.' అని గుర్తు చేసుకున్నది కీర్తి సురేష్.

పాతాళంలో దాగినా..

ఓటీటీ క్రైమ్ థ్రిల్లర్స్.. ప్రత్యేక ఫ్యాన్ ఫాలోయింగ్‌ను సంపాదించుకుంటున్నాయి. డిఫరెంట్ కాన్సెప్ట్‌తో సీజన్ల మీద సీజన్లు తెరకెక్కుతున్నాయి. మొదటి సీజన్‌కు మించి హిట్‌టాక్ తెచ్చుకుంటున్నాయి. అలా అమెజాన్ ప్రైమ్ వేదికగా ఐదేళ్ల క్రితం వచ్చిన 'పాతాళ్ లోక్'కు కొనసాగింపుగా వచ్చిందే.. పాతాళ్ లోక్–2. కథ విషయానికి వస్తే.. హథీరామ్ చౌదరి (జైదీప్ అహ్లావత్) పోలీస్ అధికారి. తనకు ఏది కరెక్ట్ అనిపిస్తే అది చేయడమే అతని అలవాటు. ఆ ప్రయత్నంలో ఒక్కోసారి రూల్స్ బ్రేక్ చేస్తుంటాడు కూడా. దాంతో ఉన్నతాధికారులు అతనిపై అసహనంతో ఉంటారు. హథీరామ్ జూనియర్ అయిన ఇమ్రాన్ అన్సారీ (ఇష్వాక్ సింగ్) సివిల్స్ పాసై ఐపీఎస్ ఆఫీసర్ అవుతాడు. ఇలా ఉండగా.. ఒకరోజు ఒక యువతి స్టేషన్‌కి వచ్చి, తన భర్త కొన్నిరోజులుగా కనిపించడం లేదని ఫిర్యాదు చేస్తుంది. ఎమరోవైపు నిత్యం ఆందోళనలతో అట్టుడికిపోతున్న నాగాలాండ్‌లో శాంతి స్థాపన చేసి, అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుతూ కొంతమంది నాగాలు ఢిల్లీ వస్తారు. వారిలో కీలక వ్యక్తి అయిన జొనాథన్ థామ్ (కగురోంగ్ గోన్మీ)ని గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేస్తారు. ఈ కేసు విచారణ బాధ్యతను యువ ఐపీఎస్ అయిన ఇమ్రాన్ అన్సారీకి అప్పగిస్తారు ఉన్నతాధికారులు. మరి ఈ హత్య కేసు విచారణలోకి హథీరామ్ ఎలా వస్తాడు థామ్ హత్య వెనక ఉన్నది ఎవరు? విచారణ కోసం నాగాలాండ్ వెళ్లిన హథీరామ్–అన్సారీకి ఎలాంటి అనుభవాలు ఎదురవుతాయి? అనేది కథ. ఎనిమిది ఎపిసోడ్లు ఉన్న ఈ సిరీస్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగుతుంది.

పడిపోతున్న మమ్మల్ని నిలబెట్టాడు

'సినీరంగంలో కేవలం పదిశాతం సక్సెస్ మాత్రమే ఉంటుంది. అయినా మా డిస్ట్రిబ్యూటర్స్ సక్సెస్, ఫెయిల్యూర్స్‌తో సంబంధం లేకుండా మాతో కలిసి ప్రయాణం చేస్తున్నారు. ఇండస్ట్రీలో అరుదైన విషయమిది' అన్నారు అగ్ర నిర్మాత దిల్‌రాజు. ఆయన నిర్మాణంలో వెంకటేష్ కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రం ఇటీవలే విడుదలై భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ సందర్భంగా శనివారం డిస్ట్రిబ్యూటర్స్ గ్రాటిట్యూడ్ మీట్‌ను ఏర్పాటు చేశారు. దిల్‌రాజు మాట్లాడుతూ 'అందరు అనుకుంటున్నట్లు సినిమా విజయానికి బడ్జెట్ కాదు..మంచి కథలే ముఖ్యం. కథల్ని నమ్ముకొనే గతంలో మేము ఎన్నో విజయాలు పొందాం. అయితే గత నాలుగైదేళ్లుగా కాంబినేషన్స్ అనుకుంటూ తడబడుతున్నాం. ఈ తరుణంలో దర్శకుడు అనిల్ రావిపూడి మాకు కొత్త దారి చూపించారు. ఈ సినిమా సెన్సేషనల్ హిట్. అనిల్‌తో పనిచేయడం చాలా సౌకర్యవంతంగా అనిపిస్తుంది. ఎక్కడో పడిపోతున్న మమ్మల్ని పైకి తీసుకొచ్చి నిలబెట్టాడు. ఇక ముందు కూడా అద్భుతమైన సినిమాలు చేస్తాం' అన్నారు. ఓ ప్రాంతీయ చిత్రానికి మూడొందల కోట్ల గ్రాస్ కలెక్షన్స్ చూడటం ఆనందంగా ఉందని, దిల్‌రాజు సంస్థ కొన్ని తరాల పాటు గొప్ప సినిమాలు తీయాలని దర్శకుడు అనిల్ రావిపూడి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్స్ సాయికృష్ణ, రాజేష్, హరి, శోభన్,న ఎల్వీఆర్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వక్ గామికి అరుదైన గౌరవం

మాస్ కా దాస్ ఇమేజ్‌ని పక్కనపెట్టి విశ్వక్‌సేన్ చేసిన విభిన్న చిత్రం 'గామి'. విద్యాధర్ కాగిత దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా విమర్శకుల ప్రశంసలందుకుంది. గత ఏడాది మార్చి 8న విడుదలైన ఈ సినిమాకు తాజాగా అరుదైన గౌరవం లభించింది. రోటర్‌డామ్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ 2025కు 'గామి' అధికారికంగా ఎంపికైంది. ఈ నెల 9వ తేదీ వరకూ జరుగనున్న ఈ వేడుకలో ఈ చిత్రాన్ని ప్రదర్శించనున్నారు. ఈ విషయంపై చిత్రబృందం ఆనందం వ్యక్తం చేసింది. చాందిని చౌదరి కథానాయికగా నటించిన ఈ సినిమాలో మనిషి స్పర్శను తట్టుకోలేని అరుదైన వ్యాధితో బాధపడుతున్న శంకర్ అనే అఘోరాగా విశ్వక్ నటించిన విషయం తెలిసిందే. హిమాలయాల్లో ఉండే ద్రోణగిరి పర్వతశ్రేణుల నేపథ్యంలో ఆద్యంతం ఆసక్తికరంగా సాగుతుందీ సినిమా. కార్తీక్ శబరీష్ ఈ సినిమాకు దర్శకత్వం వహించారు.

అసలు మనం ఎక్కడున్నాం?

గత నెల 15న కేరళలో తోటి విద్యార్థుల వేధింపులు తట్టుకోలేక ఓ విద్యార్థి బలవన్మరణానికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసింది. ఈ వ్యవహారంపై సినీ సెలబ్రిటీలు కూడా స్పందిస్తున్నారు. తాజాగా సమంత ఈ విషాదంపై తన సోషల్ మీడియా ద్వారా స్పందించారు. 'తాము ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి బయటకు వెల్లడిస్తే ఎలాంటి పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందోననే భయంతో చాలామంది మౌనంగానే బాధపడుతున్నారు. నిజానికి మనం అక్కడే విఫలం అవుతున్నాం. బెదిరింపులు, వేధింపులు, అవమానకర చర్యలు ఎదురైతే, వాటి గురించి బయటకు వెల్లడించాలి. అప్పుడే సమాజం అండ లభిస్తుంది. అప్పుడే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడేవారిని మనం ఎదుర్కోగలం. అసలు మనం ఎక్కడున్నాం!. సమాజం మానసికంగా ఎంతో ఎదుగుతున్నా కూడా కొందరు మాత్రం మనసుల్లో ద్వేషమనే విషాన్ని నింపుకొని బతుకుతున్నారు. అలాంటి వ్యక్తుల కారణంగా ఓ బాలుడు తన జీవితాన్ని అంతం చేసుకున్నాడు. సాటి మనిషిని హేళనగా చూడటం.. ర్యాగింగ్‌లకు తెగబడటం ఎంతటి ప్రమాదకరమో ఈ ఘటన చెబుతున్నది. మన దగ్గర కఠినమైన చట్టాలున్నాయి. వాటిని మరింత కఠినతరం చేయాలి. ఘటనపై క్షుణ్ణంగా పరిశీలించి, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి. సమాజానికి నేను చెప్పేదొక్కటే.. దయచేసి ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు సపోర్ట్‌గా నిలవండి.. ప్లీజ్..' అంటూ ఉద్వేగంగా స్పందించారు సమంత.

వాళ్లకు దక్షిణాది అవసరం!

ప్రస్తుతం బాలీవుడ్ చూపంతా.. దక్షిణాదిపైనే ఉన్నదని అంటున్నది నటి రెజీనా కసాండ్రా. ఒకప్పుడు తమను చిన్నచూపు చూసినవారే.. ఇప్పుడు అడిగిమరీ అవకాశాలు ఇస్తున్నారని చెబుతున్నది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. హిందీ చిత్రసీమపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. 'ఇంతకుముందు సౌత్ – నార్త్ సినిమాల మధ్య స్పష్టమైన విభజన కనిపించేది. దక్షిణాది తారలకు బాలీవుడ్‌లో అవకాశాలు దొరకడం చాలా కష్టంగా ఉండేది. సౌతిండియన్స్ అంటే.. సినిమాల్లో అవకాశాలు ఇచ్చేవాళ్లు కాదు. కానీ, కరోనా మహమ్మారి తర్వాత హిందీ పరిశ్రమలో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఇప్పుడు బాలీవుడ్‌లో దక్షిణాది నటుల ప్రవాహం పెరుగుతున్నది. బీటౌన్ దర్శకనిర్మాతలు కూడా దక్షిణాది స్టార్‌డమ్‌ను అంగీకరిస్తున్నారు. హిందీ చిత్రాలలోకి వారికీ ఆహ్వానం పలుకుతున్నారు. ఒకరకంగా చెప్పాలంటే.. తమ సినిమాలకు మరింత బలం చేకూర్చడానికి వాళ్లకు దక్షిణాది తారల అవసరం ఏర్పడుతున్నది' అంటూ చెప్పుకొచ్చింది రెజీనా. అయితే, ఉత్తరాది–దక్షిణాది మధ్య భాషే ప్రధాన అడ్డంకిగా ఉండేదనీ, తన విషయంలో ఎప్పుడూ ఆ ఇబ్బంది ఎదురుకాలేదనీ చెప్పింది. ఇప్పుడు అనేక దక్షిణ భారతీయ చిత్రాలు.. ఉత్తరాదిలోనూ అద్భుతమైన విజయాలను సాధిస్తున్నాయనీ, అక్కడి ప్రేక్షకులు మనకు బ్రహ్మరథం పడుతున్నారనీ వెల్లడించింది. తాను కొంచెం ఉత్తరాది అమ్మాయిలాగే కనిపిస్తుండటం వల్ల బాలీవుడ్‌లో ఎలాంటి ఇబ్బందులూ ఎదుర్కోలేదని చెప్పుకొచ్చింది. రెజీనా ప్రస్తుతం తమిళ స్టార్ అజిత్ హీరోగా వస్తున్న 'విదాముయార్చి'లో నటిస్తున్నది. మరో కీలకపాత్ర పోషిస్తున్న అర్జున్ సర్జాకు జోడిగా కనిపించనున్నది.

న్యాక్ రేటింగ్ కోసం లంచాలు

– కేఎల్ యూనివర్సిటీ, న్యాక్ అధికారుల అరెస్ట్

- న్యాక్ రేటింగ్ 'ఎంం' కోసం న్యాక్ బృందానికి కేఎల్‌యూ లంచాలు
- కేఎల్‌యూతో న్యాక్ పర్యవేక్షక బృందం సభ్యుల కుమ్మక్కు
- పెద్ద ఎత్తున ముడుపులు తీసుకున్న అధికారులు
- విజయవాడ, చెన్నై సహా దేశవ్యాప్తంగా 20 చోట్ల సీబీఐ సోదాలు
- పెద్ద ఎత్తున నగదు, ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్లు, బంగారం స్వాధీనం
- కేఎల్ఈఎఫ్‌కు చెందిన 14 మందిపై ఎఫ్ఐఆర్

గుంటూరు (ప్రశ్న న్యూస్) న్యాక్ రేటింగ్ కోసం అక్రమాలకు పాల్పడిన కేఎల్ యూనివర్సిటీ అధికారులతోపాటు న్యాక్ పర్యవేక్షక బృందం సభ్యులను సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారు. గుంటూరు జిల్లా వడ్డేశ్వరంలోని కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్ (కేఎల్ఈఎఫ్)కు చెందిన అధికారులతోపాటు న్యాక్ ఇన్‌స్పెక్షన్ టీం సభ్యులతో కలిపి మొత్తం 10 మందిని అదుపులోకి తీసుకున్నట్టు దర్యాప్తు సంస్థ తెలిపింది. న్యాక్ అక్రెడిటేషన్ 'ఎంం' కోసం కేఎల్‌యూ అధికారుల నుంచి న్యాక్ సభ్యులు ముడుపులు తీసుకున్న కేసులో వీరు అరెస్ట్ అయ్యారు. కేఎల్ఈఎఫ్ ఆఫీస్ బేరర్లతోపాటు న్యాక్ ఇన్‌స్పెక్షన్ టీం సభ్యులపై కేసు నమోదు చేసిన సీబీఐ దర్యాప్తు ప్రారంభించింది. ఈ ఘటన తర్వాత చెన్నై, బెంగళూరు, విజయవాడ, పాలము, సంబల్‌పూర్, భోపాల్, బిలాస్‌పూర్, గౌతంబుద్ధ నగర్, న్యూఢిల్లీ సహా మొత్తం 20 ప్రాంతాల్లో సీబీఐ సోదాలు నిర్వహించింది. ఈ సందర్భంగా అక్రెడిటేషన్ కోసం అధికారులకు ముట్టజెప్పినట్టుగా చెబుతున్న నగదు, బంగారం, ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్లు వంటి వాటిని స్వాధీనం చేసుకున్నారు. సీబీఐ అధికారులు స్వాధీనం చేసుకున్న వాటిలో దాదాపు రూ. 37 లక్షల నగదు, 6 లెనోవో ల్యాప్‌టాప్‌లు, ఒక ఐఫోన్ 16 ప్రో మొబైల్ ఫోన్, ఒక బంగారు నాణెం, అమెరికన్ టూరిస్టర్ ట్రాలీ బ్యాగులు ఉన్నాయి. ఇక, అరెస్ట్ అయిన వారిలో కేఎల్ఈఎఫ్ వైస్ చాన్సలర్ జీపీ సారథి వర్మ, వైస్ ప్రెసిడెంట్ కోనేరు రాజా హరీన్, కేఎల్‌యూ హైదరాబాద్ క్యాంపస్ డైరెక్టర్ ఎ.రామకృష్ణ ఉన్నారు. వీరితోపాటు ఆరుగురు న్యాక్ పర్యవేక్షణ బృందం సభ్యులు కూడా ఉన్నారు. అలాగే, న్యాక్ సీనియర్ అధికారులు, కేఎల్ఈఎఫ్‌కు చెందిన 14 మందిపై ఎఫ్ఐఆర్ నమోదైంది. దర్యాప్తు కొనసాగుతోందని, దాడుల అనంతరం తదుపరి చర్యలు ఉంటాయని సీబీఐ అధికారులు తెలిపారు. తాజా, ఘటన నేపథ్యంలో న్యాక్ అక్రెడిటేషన్ ప్రక్రియపై అనుమానాలు తలెత్తుతున్నాయి.

మరదలిపై హత్యాచారం కోసం..
రూ.40,000 లోన్ తీసుకున్న బావ

లక్నో: తనతో సంబంధం ఉన్న మరదలు అడ్డు తొలగించుకునేందుకు బావ కుట్రపన్నాడు. ఇద్దరితో కలిసి ఆమెపై సామూహిక అత్యాచారం చేసి హత్య చేశాడు. కిల్లర్స్‌కు డబ్బులు ఇచ్చేందుకు రూ.40,000 లోన్‌గా తీసుకున్నాడు. దర్యాప్తు చేసిన పోలీసులు అతడ్ని అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని మీరట్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. పెళ్లైన ఆశిష్‌కు భార్య చెల్లెలైన మరదలుతో వివాహేతర సంబంధం ఏర్పడింది. బ్లాక్‌మెయిల్ చేయడంతో ఆమె అడ్డు తొలగించుకోవాలని అతడు భావించాడు.కాగా, మరదలు హత్య కోసం ఆసుపత్రి ఉద్యోగి శుభమ్ సహాయాన్ని ఆశిష్ కోరాడు. ఆ తర్వాత మరో సహచరుడు దీపక్ వీరికి తోడయ్యాడు. రూ.30,000 ఇస్తే ఆమెను చంపుతామని వారు చెప్పారు. దీంతో ఆశిష్ రూ.40,000 లోన్ తీసుకున్నాడు. అడ్వాన్స్‌గా పది వేలు వారికి చెల్లించాడు. మరదలి హత్య తర్వాత మిగతా రూ.20,000 ఇస్తానని చెప్పాడు.జనవరి 21న ఆశిష్, శుభమ్, దీపక్ కలిసి ఆ మహిళను స్కూటర్‌పై మీరట్‌లోని నాను కాలువ వద్దకు తీసుకెళ్లారు. అక్కడ ఆమెపై వారు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఆ తర్వాత చున్నీతో గొంతు నొక్కి ఆ మహిళను హత్య చేశారు. పెట్రోల్ పోసి ఆమె మృతదేహాన్ని తగులబెట్టారు.మరోవైపు, మహిళ మిస్సింగ్‌పై ఆమె కుటుంబం పోలీసులకు ఫిర్యాదు చేసింది. దర్యాప్తు చేయగా ఆమె చివరిసారి ఆశిష్, శుభం, దీపక్‌తో కలిసి కనిపించినట్లు తెలుసుకున్నారు. దీంతో ఆశిష్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. నేరం ఒప్పుకోవడంతో పోలీసులు అతడ్ని అరెస్ట్ చేశారు. మహిళ మృతదేహాన్ని కాల్చిన ప్రదేశం నుంచి ఆధారాలు సేకరించారు. పరారీలో ఉన్న శుభం, దీపక్ కోసం వెతుకుతున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

మూడో వారం అదే జోరు..
మల్లన్న నామస్మరణతో మార్మోగిన కొమురవెల్లి

చేర్యాల, ఫిబ్రవరి 2 : కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతి ఆదివారం స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు మల్లన్నక్షేత్రానికి భారీగా తరలివస్తున్నారు. 3వ ఆదివారం స్వామి వారి నామస్మరణలతో మల్లన్న క్షేత్రం మార్మోగింది. ఆదివారం సందర్భంగా 30వేల మంది భక్తులు మొక్కులు తీర్చుకున్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. శనివారం రాత్రి క్షేత్రానికి చేరుకున్న భక్తులు ఆదివారం వేకువజామున నిద్ర లేచి పవిత్ర స్నానం ఆచరించి స్వామి వారి దర్శనం కోసం క్యూలైన్లలో గంటల పాటు వేచి ఉన్నారు. స్వామి వారి దర్శనం అనంతరం గంగరేగు చెట్టు వద్ద ముడుపులు, పట్నం, మరికొందరు తాము బస చేసిన గదుల వద్ద, మహామండపంలో పట్నాలు వేయించి మొక్కులు తీర్చుకున్నారు. అంతేకాకుండా మరికొందరు గంగరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టి మొక్కులు తీర్చుకోవడంతో పాటు కోరిన కోరికలు తీర్చాలని వేడుకున్నారు. కొందరు భక్తులు అమ్మవార్లకు ఒడి బియ్యం, మల్లన్నకు అభిషేకం, అర్చన తదితర పూజలు నిర్వహించడంతో పాటు గుట్ట పై ఉన్న ఎల్లమ్మకు ఒడి బియ్యం పోసి బోనం సమర్పించుకున్నారు. ?

ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఈవో కే.రామాంజనేయులు, ఏఈవో బుద్ధి శ్రీనివాస్, సూపరింటెండెంట్లు శ్రీరాములు, సురేందర్‌రెడ్డి, ఆలయ ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, పాలక మండలి సభ్యులు, సిబ్బంది,అర్చకులు, ఒగ్గు పూజారులు భక్తులకు సేవలందించారు. కొమురవెల్లి మల్లన్న దర్శనం కోసం భక్తులను ఇతర మార్గాల నుంచి తీసుకువస్తున్నారనే అంశం పై ఆలయ అధికారులు, కొమురవెల్లి పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగినట్లు సమాచారం. ప్రతి ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్న క్రమంలో ఆలయ క్యూలైన్ల నుంచి కాకుండా ఇతర మార్గాల నుంచి పోలీసులు ప్రోటోకాల్ పేరిట పలువురిని తీసుకువస్తుండడంతో ఆలయ సిబ్బంది కొందరు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో తాము దర్శనాలకు రాలేదని, ప్రోటోకాల్ మేరకు డ్యూటీ చేస్తున్నామని సదరు అధికారి కొమురవెల్లి ఎస్ఐ రాజు మధ్య వాగ్వాదం జరిగినట్లు తెలిసింది.

టోల్ ఫీజు ఎగ్గొట్టేందుకు డ్రైవర్ యత్నం..
సిబ్బందిపైకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

చండీగఢ్: టోల్ ఫీజు ఎగ్గొట్టేందుకు ఆర్డీసీ బస్సును డ్రైవర్ వేగంగా నడిపాడు. ఈ నేపథ్యంలో అక్కడున్న సిబ్బందిపైకి ఆ బస్సును దూకించాడు. ఆ టోల్ బూత్ వద్ద ఉన్న సీసీటీవీలో ఇది రికార్డైంది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. హర్యానాలోని గురుగ్రామ్‌లో ఈ సంఘటన జరిగింది. ఆ రాష్ట్ర ఆర్టీసీకి చెందిన ఒక బస్సు గురుగ్రామ్ నుంచి సోహ్నా వైపు వెళ్తున్నది. ఘమ్రోజ్ టోల్ బూత్ వద్ద ముందున్న కారు బయలుదేరింది.కాగా, టోల్ రుసుం ఎగ్గొట్టేందుకు డ్రైవర్ ప్రయత్నించాడు. దీంతో బస్సును వేగంగా నడిపాడు. పక్కనే ఉన్న ఇద్దరు టోల్ సిబ్బంది మీద నుంచి దూసుకెళ్లాడు. దీంతో వారిద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

మరోవైపు ఈ విషయం తెలుసుకున్న పోలీసులు నిర్లక్ష్యంగా బస్సును నడిపిన డ్రైవర్‌పై కేసు నమోదు చేశారు. టోల్ బూత్ వద్ద ఉన్న సీసీటీవీలో రికార్డైన ఫుటేజ్‌ను పరిశీలించారు. దీని ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు. కాగా, టోల్ ఫీజు ఎగ్గొట్టేందుకు సిబ్బందిపైకి బస్సును నడిపి దూసుకెళ్లిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

ఏపీలో అంతుచిక్కని వైరస్..
– లక్షల్లో కోళ్లు మృతి

ఏపీలో కోళ్లకు అంతుచిక్కని వైరస్ కలవరపెడుతున్నది. సాయంత్రానికి ఆరోగ్యంగా కనిపించే కోళ్లు.. ఉదయం వరకు అనారోగ్యంతో మృత్యువాతపడుతున్నాయి. అలా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో రోజుకు వేల సంఖ్యలో కోళ్లు మృత్యువాత పడుతున్నాయి. దీంతో లక్షల రూపాయల నష్టం వస్తుందని కోళ్ల ఫారాల నిర్వాహకులు ఆందోళన చెందుతున్నారు. H15N వైరస్ లక్షణాలతోనే ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో రోజుకు వేల సంఖ్యలో కోళ్లు మరణిస్తున్నాయని తెలుస్తోంది. డిసెంబర్‌లోనే ఈ వైరస్ మొదలైంది. సంక్రాంతి సమయంలో అంటే జనవరి 13 వరకు ఈ వైరస్ విజృంభించింది. ఈ వైరస్ కారణంగా ఇప్పటికే 40 లక్షల కోళ్లు చనిపోయి ఉంటాయని ఒక అంచనా. దీంతో పౌల్ట్రీ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కోళ్లకు ఈ H15N వైరస్ రావడం ఇదే తొలిసారి ఏమీ కాదు. 2012, 2020లో కూడా ఇదే తరహాలో వైరస్ వ్యాపించింది. నాలుగేళ్ల క్రితం ఈ వ్యాధి సోకిన అనేక కోళ్లు మృత్యువాతపడ్డాయి. అప్పుడు కోళ్లు ఎందుకు చనిపోతున్నాయో కూడా తెలియని అయోమయం నెలకొంది. వైరస్ సోకి కోళ్లు మరణిస్తున్నాయనే వార్త బయటకు రాగానే అమ్మకాలు కూడా గణనీయంగా తగ్గిపోయాయి. దీంతో చికెన్ ధరలు భారీగా దిగొచ్చాయి. అప్పుడు వైరస్ సోకడానికి చాలా రోజుల సమయం పట్టింది. ఇప్పుడు మళ్లీ అదే తరహా వైరస్ వ్యాపిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ వైరస్ సోకిన కోడికి లక్షణాలు ఏమీ కనిపించవు. ఎప్పటిలాగే ఆరోగ్యంగా తిరుగుతున్నట్టే కనిపించి.. ఉన్నట్టుండి చనిపోతుంది. ఈ వైరస్ సోకితే దాని ప్రభావం నేరుగా గుండెపైనే ఉంటుందని పశువైద్యులు చెబుతున్నారు. వైరస్ సోకిన కోడికి గుండెనిండా నీరు పట్టేయడం వల్ల గుండెపోటు వంటిది సంభవించి చనిపోతాయని పేర్కొంటున్నారు. వైరస్ సోకిన కోడిని గుర్తించి వ్యాక్సిన్ వేసినా ఫలితం ఏ మాత్రం ఉండదని అంటున్నారు.?

కాలేజీ టాయిలెట్‌లో
విద్యార్థిని ప్రసవం..

ఓ కాలేజీ విద్యార్థిని వివాహం కాకుండానే గర్భం దాల్చింది. నెలల నిండే వరకు విషయం ఎవరికీ తెలియకుండా జాగ్రత్తపడింది. చివరికి గత శుక్రవారం పురటినొప్పులు రావడంతో కాలేజీ టాయిలెట్‌లోకి వెళ్లి ఆడ శిశువుకు జన్మనిచ్చింది. అనంతరం బిడ్డను చెత్తకుండీలో పడేసి వచ్చి క్లాస్‌రూమ్‌లో కూర్చుంది. తమిళనాడు రాష్ట్రంలోని తంజావూరు జిల్లాలో ఈ అమానవీయ ఘటన చోటుచేసుకుంది. అయితే రక్తస్రావం ఎక్కువై ఆమె క్లాస్‌రూమ్‌లో పడిపోవడంతో విషయం బయటికి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. తంజావూరు జిల్లా కుంభకోణంలోని ఓ ప్రభుత్వ మహిళా కాలేజీలో చదువుతున్న 20 ఏళ్ల విద్యార్థిని వివాహం కాకుండానే గర్భం దాల్చింది. విషయం తెలిస్తే సమాజం నిందిస్తుందనే భయంతో నెలలు నిండే వరకు ఎవరికీ తెలియకుండా జాగ్రత్త పడింది. గత శుక్రవారం క్లాస్‌రూమ్‌లో ఉన్న ఆమెకు పురిటి నొప్పులు రావడంతో టాయిలెట్‌లోకి వెళ్లింది. అక్కడ ఆడబిడ్డకు జన్మనిచ్చింది. యూట్యూబ్‌లో చూసి తనే బొడ్డు తాడును కత్తిరించుకుంది. అనంతరం శిశువును తీసుకెళ్లి కాలేజీ ఆవరణలోని చెత్తకుండీలో పడేసింది. ఆ తర్వాత ఏమీ తెలియనట్లుగా వచ్చి క్లాస్‌రూమ్‌లో కూర్చుంది. కానీ రక్తస్రావం తీవ్రం కావడంతో కళ్లు తిరిగి పడిపోయింది. ఇది గమనించిన కాలేజీ అధ్యాపకులు, సిబ్బంది ఆమెను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు ఆమెకు ప్రసవం జరగిందని చెప్పడంతో అంతా షాకయ్యారు. ఆపై వైద్యులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. శిశువును ఏం చేశావని విద్యార్థినిని వైద్యులు ప్రశ్నించడంతో కాలేజీ ఆవరణలోని చెత్తకుండీలో వేసినట్లు చెప్పింది. వెంటనే కాలేజీలో ఉన్న సిబ్బందిని అప్రమత్తం చేయగా చెత్తకుండీలో పడివున్న శిశువును తీసుకుని ఆస్పత్రికి వెళ్లారు. అక్కడ తల్లీబిడ్డ ఇద్దరికీ వైద్యులు ట్రీట్‌మెంట్ చేశారు. ప్రస్తుతం ఇద్దరూ క్షేమంగా ఉన్నారని చెప్పారు. కాగా ఈ అమానవీయ ఘటనపై నాచ్చియార్ కోయిల్ స్టేషన్ మహిళా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సదరు విద్యార్థినికి ఇప్పుడు 20 ఏళ్లు ఉన్నాయని, ఆమె తన సమీప బంధువుతో ప్రేమలో పడిందని, ఫలితంగానే ఆమె గర్భంగా దాల్చిందని పోలీసులు తెలిపారు. సమాజం నిందిస్తుందనే భయంతో గర్భం విషయం ఎవరికీ తెలియకుండా ఇద్దరూ జాగ్రత్తపడ్డారని పోలీసులు చెప్పారు. బాధితురాలు గర్భం దాల్చడానికి కారణమైన యువకుడు కూడా మేజరే అని, అతడు విద్యార్థినితో తనకు ఉన్న సంబంధం నిజమేనని ఒప్పుకున్నాడని తెలిపారు. ఆమెను వివాహం చేసుకునేందుకు కూడా సిద్ధంగా ఉన్నానని అతడు చెప్పినట్లు వెల్లడించారు. ఇద్దరూ మేజర్లు కావడంవల్ల వారిపై ఎలాంటి కేసు నమోదు చేయలేదని అన్నారు.

పర్యావరణ పరిరక్షణ కోసం
లయన్స్ క్లబ్ కృషి చేయాలి : జయరాజ్

ధర్మారం, ఫిబ్రవరి2: లయన్స్ క్లబ్‌ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిషేధం కోసం సమిష్టిగా కృషి చేయాలని ప్రముఖ కవి, కళాకారుడు జయరాజ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం బొమ్మరెడ్డిపల్లిలోని మహేశ్వర ఫంక్షన్ హాల్‌లో లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ తన్నీరు రాజేందర్, క్లబ్ మహిళా ప్రధాన కార్యదర్శి తన్నీరు పద్మ ఆధ్వర్యంలో నిర్వహించిన రీజినల్ మీట్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జయరాజ్ మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ ప్రజా సేవలో ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందింది అని అన్నారు. ఈ క్లబ్ ద్వారా పేద ప్రజానీకానికి ఎంతో సేవలు చేయడంతో పాటు ముఖ్యంగా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారికి సహకారాన్ని అందించడం, ఆరోగ్య శిబిరాలు నిర్వహించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం అభినంద నీయ మన్నారు. లయన్స్ క్లబ్ ద్వారా ఎన్నో సేవలు చేస్తూ మంచి గుర్తింపు పొందిన రీజినల్ చైర్మన్ రాజేందర్ ను ఆయన అభినందించారు. ఇదే స్ఫూర్తితో రీజినల్ పరిధిలో రానున్న కాలంలో పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. ప్లాస్టిక్ ప్రపంచానికి పెనుభూతంగా మారిందని, అందరూ అప్రమత్తంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యకరంగా ఉంటారని విషయాన్ని అందరూ గ్రహించాలఅన్నారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ నిషేధానికి పాటుపడదామని క్లబ్ సభ్యులచే ప్రమాణం చేయించారు. ఆర్‌సీ చైర్మన్ రాజేందర్ జయరాజును ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు.

ఏపీలో నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాలి..
ఎన్నికల కమిషనర్‌కు వైసీపీ వినతి పత్రం అందజేత

అమరావతి : ఏపీలో ఈనెల 3న జరుగనున్న పలు మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో అక్రమాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నికి వైసీపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఏపీలో వివిధ కారణాలతో ఖాళీ అయిన తిరుపతి, నెల్లూరు ఏలూరు, పాలకొండ, హిందుపురం, తుని, నూజివీడు గురజాల, కొవ్వూరు, నందిగామకు చెందిన మున్సిపల్‌లో మేయర్, చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్ పదవులను భర్తీ చేసేందుకు సోమవారం ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం ఎన్నికలను నిర్వహిస్తుంది. ఈ ఎన్నికల్లో అధికార పార్టీకి చెందిన నాయకులు తమ అభ్యర్థులను బెదిరిస్తున్నారని, ఆస్తుల ధ్వంసానికి పాల్పడుతున్నారని పేర్కొంటూ వైసీపీ నాయకులు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా జరిపించాలని, వైసీపీ అభ్యర్థులకు తగిన రక్షణ కల్పించాలని కోరారు. ఎన్నికలు జరిగే ప్రాంతం వద్ద గట్టి పోలీస్ బందోస్తు కల్పించాలని , సీసీ కెమెరాల మధ్య ఎన్నికల నిర్వహణ జరుగాలని ఆమెను కోరారు. ఎన్నికల్లో ఇండిపెండెంట్ అబ్జర్వర్‌లను నియమించాలని విన్నవించారు. వైసీపీకి చెందిన ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ , వెస్ట్ ఇన్‌చార్జి వేలంపల్లి శ్రీనివాస్, సెంట్రల్ ఇన్‌చార్జి మల్లాది విష్ణు , ఎమ్మెల్సీ రూహుల్లా , నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి తదితరులు కమిషనర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

చిన్నారులకు మెరుగైన విద్యను
అందించాలి: ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి

నేరేడ్‌మెట్, ఫిబ్రవరి 2 : చిన్నారుకు ఉపాధ్యాయులు మెరుగైన విద్యను అందించి విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేరేలా కృషి చేయాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గం సోషల్ సర్వీస్ నాయకుడు మండల రాధాకృష్ణ యాదవ్‌తో కలిసి కాకతీయనగర్‌లోని డింపుల్ ప్లే స్కూల్ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల నుంచే మెరుగైన విద్యను అందించి విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేరేలా కృషి చేయాలన్నారు. అనంతరం ప్లేస్కూల్ ప్రిన్సిపల్ టి. దివ్య రాజ్ మట్లాడుతూ క్రమశిక్షణ, నాణ్యమైన విద్యను అందించడమే డింపుల్ ప్లేస్కూల్ ప్రధాన ఉద్దేశమని వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మండల చిన్నయాదవ్, రాజ్, మండల భరత్, తదితరులు ఉన్నారు.

సీఎం రేవంత్ రెడ్డికి..
ఆ రోగుల లక్షణాలు : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత, మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ మానసిక స్థితి మీద నాకు సీరియస్ డౌట్స్ ఉన్నాయి.. నాకే కాదు, యావత్తు తెలంగాణకు అనుమానాలు ఉన్నాయని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.ఆయన ఆలోచనలు, మాటలు, చేతలు చూస్తుంటే యాంటీ సోషల్ పర్సనాలిటీ డిసార్డర్, బార్డర్‌లైన్ పర్సనాలిటీ డిసార్డర్ లేదా బైపోలార్ డిసార్డర్ రోగి లక్షణాలుగా కనిపిస్తున్నాయని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. సీఎం బాధ్యతలు ఎవరికైనా తాత్కాలికంగా అప్పజెప్పి వారిని ఎర్రగడ్డలో ఉన్న మెంటల్ హాస్పిటల్ లేదా ఆశా హాస్పిటల్ లేదా చేతన హాస్పిటల్‌లో ఉన్న క్వాలిఫైడ్ మెంటల్ హెల్త్ ప్రొఫెషనల్స్‌కు చూపిస్తే బాగుంటుందేమో ఆలోచించాలని వారి కుటుంబ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

ఫిబ్రవరి 5న దేశవ్యాప్త నిరసన జయప్రదం చేయండి.

జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిద గణేష్

మంథని (ప్రశ్న న్యూస్) కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోవాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 5న దేశ వ్యాప్తంగా నిరసనలు జయప్రదం చేయాలని, ఈరోజు స్థానిక సిఐటియు ఆఫీసులో జరిగిన కార్మిక,రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల సంయుక్త సమావేశం నిర్ణయించింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని, పారిశ్రామిక రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడానికి అనేక కొత్త చట్టాలు తీసుకొస్తుందని, వీటిని వ్యతిరేకిస్తూ కిసాన్ సంయుక్త మోర్చా, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 5న నిరసనకు పిలుపునిచ్చాయని, ఇందులో జిల్లాలోని కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, పేద ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలు రద్దు చేయాలని, రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కేంద్రం ప్రభుత్వం నిర్ణయించాలని, 2022 లో జరిగిన రైతాంగ పోరాటం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచాలని, పట్టణ ప్రాంతాలకు విస్తరింప చేయాలని, కార్మికులకు నెలకు కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ నిలిపివేయాలని, నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని, పెరుగుతున్న నిత్యవసర వస్తువులను ధరలను తగ్గించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 5న జిల్లా, పట్టణ, మండల కేంద్రాల్లో జరిగే నిరసన కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సిపెల్లి రవీందర్, వివిధ సంఘాల నాయకులు కడారి తిరుపతి, పోచం, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ముందుచూపే పేదోడికి కొండంత ధైర్యం.

మంథని (ప్రశ్న న్యూస్) మంథని నియోజకవర్గంలోని పేదోళ్లకు అండగా నిలుస్తూ కొండంత ధైర్యాన్ని నింపి మనో నిబ్బరం కలిగించిన గొప్ప వ్యక్తి పుట్ట మదన్న. ఈయన రాజకీయాల్లో ఒక సామాన్య కార్యకర్తగా ఎదిగి ఎమ్మెల్యే స్థాయికి ఎదగడం అనేది మామూలు విషయం కాదు. ఎక్కడ ఏ పేదవాడు చనిపోయిన వారి కుటుంబంలో ఒకడిగా వారిని కలుస్తూ వాళ్ళ బాగోగులు వింటూ వాళ్లకు మనో ధైర్యాన్ని నింపుతూ నేనున్నానే భరోసాన్ని వాళ్లకు కల్పిస్తున్న వ్యక్తి పుట్ట మధు. ప్రతి రాజకీయ నాయకుడు తమ స్వార్థ ప్రయోజనాల కోసమే ఆలోచన చేయడం సహజమే...కానీ ప్రజా సేవే లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చిన మన మధన్న ఆలోచన, ముందుచూపు పేదోడికి కొండంత ధైర్యం ఇస్తున్నాయి. గత ఐదేండ్ల క్రితం వరకు మన మంథనిలో అద్దె ఇంట్లో ఉంటూ ఇంట్లో ఎవరైనా కాలం చెందితే ఇంటి యజమానులు ఇల్లు ఖాలీ చేయమని హుకూం జారీ చేసేవారు. లేదా ఆ పార్థివ దేహాన్ని ఇంటిలోకి రానిచ్చేవారు కాదు. దీంతో ఎంతో మంది పేదవాళు తమ కుటుంబ సభ్యుడి పార్థివ దేహాన్ని బయట నుంచే అంతిమయాత్ర చేసేవారు. ఇదే విధంగా అనేక ప్రాంతాల్లో ఇప్పటికి జరుగుతూనే ఉంది. కానీ మన మంథనిలో పుట్ట మధన్న ముందుచూపుతో పేదోడికి ఆ భయం లేకుండా పోయింది. మంథనిలో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ముక్తి ఆశ్రమ్ నిర్మించి పేదవర్గాలకు అండగా నిలుస్తున్నారు. కిరాయి ఇంట్లో ఉంటున్న కుటుంబంలో ఎవరైన మృతి చెందితే ఇక ధైర్యంగా ఆ ముక్తి ఆశ్రమంలో ఉంటూ అంతిమయాత్ర నుంచి మొదలు కర్మకాండలు జరుపుకునే వరకు అక్కడ ఉండేలా అన్ని వసతులతో ఆశ్రమ్ నిర్మించారు. పేదోడి ఆఖరి మజిలికి ఎలాంటి ఇబ్బందులు రాకూడదనే ఆలోచన ఎంత మందికి వస్తుంది..అలాంటి మనషుల్లో గొప్ప మానవత్వం, మనస్సున మహరాజు మన మధన్నే .

కెసిఆర్ కి వివాహ ఆహ్వాన పత్రిక ను అందించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసిఆర్) ను ఎర్రవల్లి లోని తన ఫామ్ హౌస్ లో కుటుంబ సమేతంగా మర్యాద పూర్వకంగా కలిసి ఈ నెల 15 వ తేదీన జరుగు తన కూతురు వివాహానికి రావాల్సిందిగా వివాహ పత్రికను అందించి ఆహ్వానించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులు.

సీఎం చంద్రబాబుకు ఎంపికేశినేని శివనాథ్ (చిన్ని) స్వాగతం

ఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఎన్డీయే భాగస్వామిగా బిజెపి అభ్యర్థుల తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు ఢిల్లీ విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఎంపి కేశినేని శివనాథ్ ఘనస్వాగతం పలికారు. ఆదివారం హైదరాబాద్ బేగం పేట విమానాశ్రయం నుంచి సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక విమానంలో ఢిల్లీ చేరుకున్నారు. ఢిల్లీ ఎయిర్ పోర్ట్ లో కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపి గంటి హరీష్ మాధుర్ బాలయోగి, బస్తిపాటి నాగరాజు, రాజ్యసభ ఎంపి సానా సతీష్ లతో కలిసి ఢిల్లీ విమానాశ్రయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) స్వాగతం పలికారు. ఢిల్లీ తెలుగు అసోసియేషన్ ఆహ్వానం మేరకు బిజెపి అభ్యర్థుల తరుఫున ఎన్నికల ప్రచారం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచ్చేశారు.

ఆకట్టుకున్న రూహాని కూచిపూడి అకాడమీ చిన్నారులు

చిన్నారులను ఆశీర్వదించిన దైవజ్ఞ శర్మ

కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్) తెలుగు వారి సంస్కృతిలో కూచిపూడి నృత్యానికి అత్యంత ప్రజాదరణ ఉందని, అంతరించిపోతున్న ఈ నృత్యకళను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి తెలుగువారిపై ఉందని ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞ శర్మ అన్నారు. నగరంలోని బిర్లా భాస్కర్ ఆడిటోరియంలో మేరా భారత్ మహాన్, నాలుగవ సీజన్ లో భాగంగా హైదర్ నగర్ డివిజన్ ఆదిత్య నగర్ లోని రుహని కూచిపూడి డ్యాన్స్ అకాడమీ నిర్వాహకులు నేరెళ్ల కల్పన ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుహాని కూచిపూడి నృత్య అకాడమీ లోని చిన్నారులందరు తమ అద్భుతమైన నృత్య ప్రదర్శన ప్రదర్శించారని కొనియాడారు. చిన్నారులు చేసిన నాట్య ప్రదర్శన ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిందనడంలో సందేహం లేదన్నారు. చిన్న వయసులోనే ఆ చిన్నారులు చేసిన ప్రదర్శన ఆకట్టుకోవడంతో పాటు కూచిపూడి నృత్యాన్ని భావితరాలకు అందించడానికి తమ వంతు కృషి చేయాలనే సంకల్పం కలుగుతుందనడంలో సందేహమే లేదన్నారు. చిన్న వయసులోనే అద్భుతమైన ప్రతిభ కనబరిచిన చిన్నారులను ఆయన ఆశీర్వదించారు. తెలుగు కళలను భావితరాలకు అందించడానికి కృషి చేస్తున్న చిన్నారుల తల్లిదండ్రులను ఆయన అభినందించారు. ఈ కూచిపూడి నృత్య ప్రదర్శనలో బిందు మాధవి భావన, నీలా, లిఖిత, రిధి అనే చిన్నారులు తమ కూచిపూడి నృత్య ప్రదర్శనను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో నిర్వాకులు సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కొండపల్లి మున్సిపాలిటీలో ట్రాఫిక్ ఆంక్షలు

- ఇబ్రహీంపట్నం, సర్కిల్ ఇన్స్పెక్టర్, ఏ, చంద్రశేఖర్ ఆదేశాల మేరకు

- ట్రాఫిక్ ఎస్ఐ లక్ష్మణరావు కొండపల్లి బ్యాంక్ సెంటర్లో

కొండపల్లి (ప్రశ్న న్యూస్) షాపుల వ్యాపారస్తులకు ఆటో డ్రైవర్లకు ద్విచక్ర వాహనదారులకు రోడ్ల పైన వాహనాలు పార్కింగ్ చేయకూడదు షాపులు ముందు నిబంధనలు పాటించాలి అంటూ మునుపెన్నడూ లేని విధంగా కొండపల్లిలో స్థానికులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఎవరితో దురుసు ప్రవర్తన లేకుండా అందరితో కలిసి ప్రజలతో మమేకమై కొండపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో ముందుండాలి అంటూ ప్రజలకు వివరించారు. ఎస్ఐ లక్ష్మణరావు మాట తీరు చాలా బాగుంది అంటూ వ్యాపారస్తులు వాహనదారులు ఆనందం వ్యక్తం చేశారు.

మైనర్ బాలిక పై అత్యా చారం

ఇబ్రహీంపట్నం (ప్రశ్న న్యూస్) ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లి ఎస్సీ కాలనీకి చెందిన కైలా మంజుల(16) కంకిపాడు కు చెందిన సొంగ యువరాజు (16) ఇద్దరు క్లాస్మేట్స్ అయినట్లు, ప్రస్తుతం ఇద్దరు చైతన్య కాలేజ్ విజయవాడ నందు ఎంపిసి ఫస్టియర్ చదువుతున్నట్లు 2024 జులై నెలలో వీరిద్దరూ టెన్త్ క్లాస్ నల్లకుంట సెంట్లో పౌల్స్ చదివినప్పుడు ఇద్దరు ప్రేమించుకుని ప్రేమ వివాహం చేసుకున్నట్లు, అనంతరం పలుమార్లు స్కూల్లోనూ అదేవిధంగా ముద్దాయి ఇంటి వద్ద కంకిపాడు లోను శారీరికంగా కలిసినట్లు ఇంటర్మీడియట్ లోకి వచ్చిన తర్వాత వేరే అమ్మాయిని ప్రేమిస్తున్నానని చెప్పి మోసగించినట్లు దానితో మనస్థాపన చేసిన అమ్మాయి 2024 అక్టోబర్లో పురుగుమందు తాగి ఆత్మహత్య ప్రయత్నం కూడా చేసినట్లు, హాస్పటల్ డిశ్చార్జ్ అనంతరం ఆ అమ్మాయి జరిగిన సంగతులు తల్లిదండ్రులకు తెలియపరచగా వారు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు ఇచ్చినారు.

అమ్మతనానికే మచ్చతెచ్చిన కన్నతల్లి

పల్నాడు(ప్రశ్న న్యూస్) వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉందని కన్నపేగు పట్ల ఓ తల్లి కర్కశత్వం ప్రదర్శించింది. ఐదు రోజులుగా పసిబిడ్డకు అన్నం పెట్టకుండా కడుపు మాడ్చిన కన్నతల్లి అమ్మ అన్నం పెట్టని అడిగిన కన్నా కూతురికి అన్నం బదులుగా పెద్ద అట్లకాడతో ఒళ్లంతా వాతలు పెట్టిన మాతృమూర్తి ఆకలి గొన్న పసిబిడ్డ రైల్వే స్టేషన్ రోడ్డు పక్కన ఉన్న డస్ట్ బిన్లలో ఆహారం వెతుక్కుని తింటుండగా స్థానికుడు గమనించి 1098కి ఫిర్యాదు చేయడంతో ఈ దుర్భర ఘటన వెలుగుచూసింది.పోలీసులు, ఐసీడీఎస్ సిబ్బంది కథనం మేరకు.. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో నివాసముంటున్న మాధవి భర్త నాలుగేళ్ల కిందట చనిపోయాడు.ఆమెకు ఆరేళ్ల కుమార్తె ఉందిశివపార్వతి అనే మహిళ ఇంట్లో అద్దెకు ఉంటోంది.మాధవి ఓ వ్యక్తితో వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తుండగా, ఆమెకు శివపార్వతి సహకరిస్తోంది.

ఆ బంధానికి బిడ్డ అడ్డుగా ఉందని భావించిన మాధవితో పాటు శివపార్వతి బాలికను చిత్రహింసలకు గురిచేస్తున్నారు.ఐదు రోజులుగా అన్నం పెట్టలేదు. ఆకలేస్తుందని అడిగితే అట్లకాడతో వాతలు పెట్టారు.తీవ్రంగా కాలిన గాయాలతో ఉన్న ఆ చిన్నారి చెత్త కుప్ప దగ్గర ఆహారం ఏరుకుంటుండగా చూసిన స్థానికుడొకరు.. శనివారం 1098కి ఫిర్యాదు చేశారు.వెంటనే ఐసీడీఎస్ సూపర్వైజర్ప్రమీల, అంగన్వాడీ సిబ్బంది, మహిళా కానిస్టేబుల్ ఆ పాప ఇంటికి వెళ్లారు.వీరి రాకను చూసిన శివపార్వతి వారి పైకి పెంపుడు కుక్కను ఉసిగొల్పింది. మాధవికి పెళ్లే కాలేదని,ఆమెకు కూతురు ఎక్కడిదని బుకాయించింది.తర్వాత వారిద్దరిని పోలీసులు స్టేషన్కు తీసుకెళ్లి విచారించడంతో దుస్తులు పెట్టే ర్యాక్లో పాపను దాచిపెట్టానని శివపార్వతి చెప్పింది.పోలీసులు వెళ్లి ఆ పాపను కాపాడి స్టేషన్కు తరలించారు. బాలిక శరీరంపై ఉన్న వాతలు, దెబ్బలు చూసిన పోలీసులు, ఐసీడీఎస్ సిబ్బంది విస్మయం చెందారు బాలికను నరసరావుపేటలోని శిశుగృహకు తరలించారు.

వృద్ధులను మానవతా దృక్పథంతో ఆదరించాలి

- కాచవరం అమ్మ నాన్న వృద్ధాశ్రమం నిర్వాహకులు చలసాని వెంకటేశ్వరరావు

ఇబ్రహీంపట్నం (ప్రశ్న న్యూస్) ఇబ్రహీంపట్నం మండలంలో కాచవరం గ్రామం, సీనియర్ జర్నలిస్ట్ భార్య పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులతో సమానులైన పెద్దలకు అల్పాహారం అందించారు.సమాజంలో ఉన్న వృద్ధులను మానవత దృక్పథంతో ఆదరించాలని కాచవరం అమ్మానాన్న వృద్ధాశ్రమం నిర్వాహకులు చలసాని వెంకటేశ్వరరావు తెలిపారు. ఆంధ్రజ్యోతి పాత్రికేయులు వెలమరామారావు సతీమణి కృష్ణకుమారి జన్మదిన సందర్భంగా ఆదివారం వృద్ధులకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మదినోత్సవాలు, ఇతర మంచి కార్యక్రమాలకు డబ్బును వృధా చేయకుండా వృద్ధుల కోసం వెచ్చించి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సూపర్వైజర్ రాంబాబు, రిపోర్టర్ సత్య, మనం రిపోర్టర్ కౌ ముదిరావు, రిటైర్డ్ రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ ఉద్యోగి పెంట్యాల సత్యనారాయణ, మమత తదితరులు పాల్గొన్నారు.

కొలనుభారతి క్షేత్రంలో వసంత పంచమి వేడుకలు

పాల్గొన్న నందికొట్కూరు నియోజవర్గం ఎమ్మెల్యే గిత్త జయసూర్య

కొత్తపల్లి (ప్రజా ప్రశ్న) వసంతపంచమి కార్యక్రమాన్ని పురస్కరించుకుని కొత్తపల్లి మండలంలోని, శివపురం గ్రామ శివారులలోని కొలనుభారతి క్షేత్రాన్ని నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త.జయసూర్య సందర్శించి, ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాండ్ర. సురేంద్రనాథ్ రెడ్డి, మండల కన్వీనర్ నారపురెడ్డి, లింగస్వామిగౌడ్, చంద్రశేఖర్, చంద్ర గౌడ్, నాగార్జునగౌడ్, బుచ్చిరెడ్డి, శివారెడ్డి, నాగేశ్వరరావు, మహేశ్వరరెడ్డి, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పిఏ.మద్దిలేటి, మండల నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కానుక తెలుగు జాతీయ దినపత్రిక క్యాలెండర్లను ఆవిష్కరించిన ఆత్మకూరు ఆర్డీవో నాగజ్యోతి

ఆత్మకూరు (ప్రశ్న న్యూస్) ఆత్మకూరు పట్టణంలోని, ఆత్మకూరు డివిజన్ రెవెన్యూ కార్యాలయంలో కానుక తెలుగు జాతీయ దినపత్రిక(ఏపీ-తెలంగాణ)-2025 క్యాలెండర్లను ఆర్డీవో-డి.నాగజ్యోతి, ఏవో- శ్రీనివాసులు, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, కానుక తెలుగు దినపత్రిక ఉమ్మడి కర్నూలు జిల్లా స్టాఫ్ రిపోర్టర్- ఎస్.షర్ఫుద్దీన్ అలి, సిబ్బంది తో కలిసి ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నందికొట్కూరు నియోజవర్గం ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ అధికారి(ఆర్డీవో)-డి.నాగజ్యోతి మాట్లాడుతూ మాట్లాడుతూ ఈ కానుక తెలుగు జాతీయ దినపత్రిక మంచి వార్త కథనాలతో, నిజాలను నిర్భయంగా రాస్తూ ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో మంచి గుర్తింపు తెచ్చుకోవడం జరిగిందన్నారు. ఈ కానుక తెలుగు జాతీయ దినపత్రిక రాజకీయ నాయకుల, సామాజికవేత్తల, సమాజసేవకుల, విజ్ఞానవంతుల, రచయితల, గాయకుల వంటి వారి అందరి కలలను ఈ ప్రపంచానికి తన వార్తా కథనాల ద్వారా తెలియజేస్తూ, వారందరి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ, అందరి మండలాలు పొందడం, మరియు మంచి గుర్తింపు తెచ్చుకోవడం చాలా గర్వకారణం అన్నారు. వార్తాపత్రికలు దేశ స్వాతంత్రానికి పూర్వం నుండి నేటి వరకు మారుమూల గ్రామీణ ప్రాంతాలలో జరిగిన సంఘటనలు మొదలుకొని దేశ, జాతీయ అంతర్జాతీయ వార్తలు అందించడంలో వార్తాపత్రికలది కీలకపాత్ర అన్నారు. దేశ స్వాతంత్రం కోసం పోరాడిన స్వాతంత్ర సమరయోధులకు వార్తాపత్రికలు ఎంతగానో ఉపయోగపడ్డాయన్నారు. ఒక వ్యక్తి గొప్ప వ్యక్తి, మంచి పేరు ప్రఖ్యాతలు పొందాలంటే వార్తాపత్రికలదే కీలకపాత్ర అన్నారు. ఈరోజు ఈ కానుక జాతీయ తెలుగు దినపత్రిక క్యాలెండర్లను కార్యాలయ సిబ్బందితో, పత్రికా విలేకరులతో, ప్రజా సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరణ చేయడం చాలా సంతోషించదగిన విషయం అన్నారు. ఈ క్యాలెండర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ సిబ్బంది మాలిక్ భాష, తదితరులు పాల్గొన్నారు.

అడవి బిడ్డలపై ఆంక్షలు వద్దు

- అటవీశాఖ అధికారులు వెంటనే ఎత్తివేయాలి

జవహర్ నాయక్(గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు)

ఆత్మకూరు(ప్రశ్న న్యూస్) అడవి బిడ్డలపై అటవీశాఖ అధికారులు విధించిన ఆంక్షలు వెంటనే తొలగించాలని గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు జవహర్ నాయక్ అటవీశాఖ అధికారులను కోరారు.గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు జవహర్ నాయక్ ఆదివారం నాడు నాగులూటి చెంచు గూడెంలోని వీరభద్ర స్వామి దేవాలయాన్ని దర్శించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధికి ఆమడ దూరంలో,కొండ ప్రాంతంలో చెంచు గిరిజనులు ఉన్నారని, నాగలూటి చెంచు గూడెంలో నివసించే చెంచు గిరిజనులు అడవి పై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని, చెంచు గిరిజనులను అడవిలోనికి పోనీయకుండా అటవీశాఖ అధికారులు అడ్డుకోవటం సరికాదని, అడవిలో దొరికే పండ్లు, తేనె, చింతపండు, కుంకుడుకాయలు,జిగురు, మొదలైన అటవీ ఉత్పత్తులు మరియు శ్రీశైలం కాలినడకనపోయే భక్తుల కోసం పట్టుడు కర్రలు, శివరాత్రి ఉగాది పర్వదినాల్లో రహదారికి ఇరువైపులా వీరభద్ర స్వామి దేవాలయం సమీపంలో షాపులు ఏర్పాటు చేసుకొని ప్రతి సంవత్సరం జీవనం కొనసాగిస్తున్నారని, అలాంటి అమాయకులైన చెంచు గిరిజనుల పైన అటవీ శాఖ అధికారులు ఆంక్షలు విధించటం, అక్రమ కేసులు బనాయించటం సరి కాదనిఅన్నారు. బైర్లూటి ఏకో టూరిజంలో చెంచు గిరిజనులకు మాత్రమే జీవనోపాధి కల్పించాలని, అంతరించిపోతున్న ఆదిమ చెంచు గిరిజన జాతి సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించి వారిపై,ఆంక్షలను ఎత్తివేయాలని అటవీశాఖ అధికారులను ఆయన కోరారు.

నకిలీ వైద్యుల ఉచ్చులో పేద రోగులు

- మెడికల్ షాపులపై తనిఖీలు మరిచిన ఔషధ నియంత్రణ అధికారులు
- పుట్టగొడుగుల్ల పుట్టుకొస్తున్న మందుల షాపులు
- కనీస విద్యార్హతలు లేకున్న డాక్టర్లుగా చలామణి
- రోగ లక్షణాలు చెప్పితే చాలు మందుల షాపులో మందులిస్తారు
- నర్సింగ్ హెూమ్స్, డెలివరీలు, చిన్న చిన్న శస్త్రచికిత్సలు చేస్తున్న నకిలీ వైద్యులు
- అన్ని రోగాలకు ఒకే వైద్యం - సాధారణ జబ్బలకు సైతం భారీ ఆంటిబయోటిక్స్ వాడడంతో సైడ్ ఎఫెక్టులతో రోగుల భాదలు
- వెంటనే ప్రభుత్వ స్పందించి నకలీ వైద్యుల పట్ల దృష్టి సారించాలి
- నిబంధనలు పాటించను మందుల షాపులపై చర్యలేవి

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) వాతావరణంలో వస్తున్న మార్పుల వల్ల విచిత్ర పరిస్థితులు నెలకొని అంతుచిక్కని రోగాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుచుండగా దీన్ని ఆసరాగా చేసుకొని పుట్టగొడుగుల్ల పుట్టుకొస్తున్న దావాఖానలు, మందుల షాపులు ప్రజల ప్రాణాలతో చలగాటం ఆడుచున్నాయి. ఒక పెద్ద డాక్టర్ వద్ద పనిచేస్తు అతని ఆస్పత్రికి ప్రక్కనే దుకాణం తెరిచి మిడి మిడి జ్ఞానంతో తెలిసి తెలియని వైద్యం చేస్తు జనాలను ప్రాణాపాయస్థితిలోకి నెడుచున్నారు. అలాగే తన దుకాణం ప్రక్కనే మందుల షాపు, దానిప్రక్కనే ల్యాబ్ సదుపాయాలను కల్పించి ప్రజలను నిండా ముంచుతున్నారు. ఏ జబ్బుకు ఏ వైద్యం చేయాలనే కనీస జ్ఞానంలేని వారుకూడా పెద్ద డాక్టర్ల మాదిరిగా చలామని అవడం గమనార్హం. ఇక కనీస విద్యార్హతలు కూడాలేని వారు ఏకంగా నర్సింగ్ హెూమ్స్ నడుపుచుండడం సంచలనం కల్గించే విషయం. ఇలా నకిలీ డాక్టర్ల భాగోతం రాష్ట్రమంతట యద్దేశ్చగా సాగుతున్నను సంబందిత అధికారుల దృష్టికి రాకపోవడం విచారకరం. ముఖ్యంగా స్లమ్ ఏరియాలను లక్ష్యంగా చేసుకొని నకిలీ డాక్టర్లు తమ కార్యకలాపాలను నిరాటంకంగా నిర్వహిస్తున్నారు. ఇక మెడికల్ షాపులు పెట్టాలంటే అనేక నిబందనలను పాటించాల్సి ఉంది. కాని నకిలీ డాక్టర్లు తమ దుకాణంలోనే మందుల విక్రయాలు కొనసాగిస్తు ప్రజలను నిలువు దోపిడి చేస్తున్నారు. సాధారణ జలుబుతో వచ్చే రోగులను భయభ్రాంతులకు గురిచేసి ఇంజక్షన్లు, మాత్రలతో పాటు సలేన్ పెట్టి వేలకు వేలు దోచుకుంటున్నారు.ఇదిలా ఉండగా సాధారణ అనారోగ్య సమస్యలకు సైతం బలమైన ఆంటిబయోటిక్స్ తో వైద్యం చేయడం వల్ల సైడ్ ఎఫెక్ట్ సమస్యలు వచ్చి రోగులు ప్రాణాపాయ స్థితికి చేరుకుంటుండడం విచారకరం.

నిబంధనలు పాటించని మందుల షాపులు

నిబందనలను తుంగలోత్రొక్కి పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నా మందుల షాపులపై పర్యవేక్షణ పూర్తిగా కరువై పోయింది. వాడ వాడల కిరాణా షాపుల కంటే అధికంగా మందుల షాపులు ఉండడం గమనించాల్సిన విషయం. మరి మెడికల్ షాపుల నిర్వాహణ కోసం సంబంధిత శాఖా అనుమతుల పత్రాలతో పాటు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి డ్రగ్స్ ఇన్సి పెక్టర్ ద్వార అనుమతులను పొందాల్సి ఉండి కేవలం పార్మాసిస్ట్ పరివేక్షణలో మందుల విక్రయం కొనశాగించాలి. కాని పూట్ పాత్ వ్యాపారంగా మారిన మందుల షాప్స్ చాలా వరకు బినామీ పేర్లతో ఫార్మాసిస్టులు లేకుండానే మందుల విక్రయాలు చేస్తున్నారు. ఇక ఆశ్చర్యకర విషయమేమంటే మెడికల్ షాపులకు వెళ్లి జబ్బు లక్షణాలు చెప్పితే చాలు డాక్టర్ ప్రిస్క్రిప్షన్ కూడా అవసరం లేకుండా కనీసం ఇంటర్ వరకు కూడా చదవని వారు ఏ మందులు ఎన్ని రోజులు వాడాలో చెబుతు వైద్యం చేస్తున్నారు. ఈ తతంగమంతా సంబంధిత శాఖ అధికారులతో మందుల షాపుల యజమానులు కుమ్మక్కై వారి అఐదదండలతో అడ్డగోలుగా తమ వ్యాపారాలు కొనసాగిస్తున్నారని సమాచారం.

ముడుపులు ఇస్తే చాలు అర్హత లేకున్నా లైసెన్సులన్ని ఇంటివద్దకే

ప్రస్తుతం మార్కెట్లో అత్యంత ప్రాచూర్యం పొందిన వ్యాపారం మెడికల్ షాపుల దందానే. మెడికల్ షాపుల నిర్వహణకు ఎలాంటి అర్హత లేకున్నాను సంబంధిత అధికారులను సంతృప్తిపరిచి అడిగినంత డబ్బు సమకూర్చితే చాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సులువుగా లైసెన్స్ తో పాటు మెడికల్ అసోసియేషన్ లో సభ్యత్వం ఇస్తున్నారని సమాచారం. అలాగే ఏడాది ఒక్కసారి ప్రతి మెడికల్ షాపు నుంచి మరో 5-10 వేల చొప్పున వసూళ్లు చేస్తున్న డ్రగ్స్ కంట్రోల్ అధికారులు షాపుల తనిఖీలు, షాపులపై కేసు రాయకుండా మేనేజ్ చేస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం.

నాణ్యత లేని మందులు విక్రయిస్తు

ప్రజల ఆరోగ్యాన్ని తాకట్టు పెట్టి కేవలం ధనార్జనే ధ్యేయంగా మెడికల్ షాపుల దందాను కొనసాగిస్తున్నారు. ఇందుకోసం అధిక లాభాలు వచ్చే నాణ్యత లేని మందులను రోగులకు అంటగడుతు వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. షాపులో ఏది అందుబాటులో ఉంటే అది దేనిపై ఎక్కువ లాభం ఉంటే ఆ మందులనే రోగులకు ప్రతిపాదిస్తున్నారు. అనుమతులు లేని కొన్ని మందులను సైతం గుట్టుచప్పుడు కాకుండా అమ్ముకుని సొమ్ము చేసుకోవడం గమనార్హం

జాడే లేని తనిఖీలు

ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న మెడికల్ షాపుల పై డ్రగ్ కంట్రోల్ అధికారుల తనీఖీలు కొరవడిన్నాయి. నిత్యం మెడికల్ షాపులపై నిఘా పెట్టి అకస్మిక తనిఖీలతో ప్రజలకు నాణ్యమైన మందులు అందేలా చూడాల్సినొ అధికారులు మామూళ్ల మత్తలో పడి తమ భాధ్యతలను విస్మరించడంతో ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో ఎప్పుడు వస్తారో ఎప్పుడు తనిఖీ చేస్తారో తెలియని పరిస్థితి నెలకొంది. ఏది ఏమైనా ఔషధ నియంత్రణ అధికారులు స్పందించి అర్హత లేని మెడికల్ షాపులపై తగు చర్యలు తీసుకోవాలని జనాలు కోరుతున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం స్పందించి నకిలీ వైద్యులతో పాటు, అనుమతులతో పాటు నిబంధనలను పాటించని మెడికల్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

జిహెచ్ఎంసి లో సమయపాలన ఉండదా.?

- ఫీల్డ్ వర్క్ పేరుతో సొంత పనులకు పరిమితం - లంచ్ టైం పేరుతో గంటలకొద్ది ముచ్చట్లు
- బయోమెట్రిక్ విధానం లేకపోవడంతో ఎప్పుడు వస్తారో.. ఎప్పుడు వెళ్తారో.?
- కార్యాలయల చుట్టూ తిరుగుతున్న ప్రజల అవస్థలు పట్టేది ఎవరికీ
- జిహెచ్ఎంసి లో ఉన్నత అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు శాపమా.?
- కాంగ్రెస్ ప్రభుత్వంలో మరింత దిగజారిపోయిన పరిపాలన పద్ధతి

(ఆర్ కె - ప్రశ్న న్యూస్ బ్యూరో) జిహెచ్ఎంసి కార్యాలయాలకు వచ్చే ప్రజల అవస్థలు అన్ని ఇన్ని కావు అసలు అధికారులు సిబ్బంది ఏ సమయానికి డ్యూటీకి వస్తారో ఏ సమయానికి వెళ్తారో ఏ సమయంలో ఆఫీసులో ఉంటారో అంతు చిక్కని రహస్యంగా మారింది. ప్రజల ఫిర్యాదులు కానీ ఇతర సమస్యలు కానీ తీర్చడానికి అధికారులు వచ్చి తీర్చాలంటే అదే ఒక సాహసంగా మారింది. ఉన్నతాధికారులు, అధికారులు, సిబ్బంది ఇలా ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా మారింది పరిస్థితి. జిహెచ్ఎంసి పరిధి సర్కిల్లోనూ ప్రతి జోనల్ కార్యాలయంలోను ఇదంతా ఎందుకు సాక్షాత్ ప్రధాన కార్యాలయంలో కూడా ఇదే పరిస్థితి నెలకొన్నది. అయిన పట్టించుకునే నాధుడే లేకుండా పోయాడు పాలన పూర్తిగా పదికేసింది. దానితో అవినీతి అక్రమాలే రాజ్యమేలుతున్నయన్న ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి.

ఉద్యోగ వేళలలో ఎప్పుడు వస్తారోడ్ ఎప్పుడు వెళ్తారో

జిహెచ్ఎంసి లోని సిబ్బంది, అధికారులు వాళ్లకు ఉద్యోగ సమయం అంటూ ఏది లేదు. ఫీల్డ్ వర్క్ పేరుతో కొందరు అధికారులు సిబ్బంది కార్యాలయానికి రాకుండానే తమ సొంత పనులు నిర్వహించుకుంటారన్న ఆరోపణలు ఉన్నాయి. ఆఫీసులో కూర్చున్న వాళ్లు కూడా ఏ సమయానికి వస్తారో ఏ సమయానికి వెళ్తారో ఎవరికి తెలియదు ఇక వీళ్లకు బయోమెట్రిక్ లేకపోవడంతో అడిగే నాధుడే లేకుండా పోయాడు. వాళ్ళు ఎప్పుడు వచ్చినా రిజిస్టర్లలో సిగ్నేచర్ పెడతారు కొందరు అధికారులు అయితే అసలు ఆఫీసుకు రాకుండానే సిగ్నేచర్లు పెట్టి మమ అనిపించుకుంటున్నారు. మరి ఉన్నతాధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తుంటే కిందిస్థాయి అధికారులు సిబ్బంది నిర్లక్ష్యంగా డ్యూటీ చేస్తారా ఏంటి.

లంచ్ టైం పేరుతో ముచ్చట్ల

ఇక ప్రభుత్వ కార్యాలయాలలో లంచ్ టైం అంటూ గంటల తరబడి వెళ్తుంటారు. ప్రభుత్వ నియమనిబంధనల ప్రకారం ఏ సమయానికి లంచ్ టైం ఉందో వాళ్లకే తెలియాలి. ఒక అధికారి లంచ్ టైం పేరుతో 12 గంటల 30 నిమిషాలకు వెళ్తే మరో అధికారి లంచ్ టైం అంటూ 3 గంటలకు వెళ్తారు ఇక మూడు గంటలకి వెళ్లిన అధికారి అక్కడినుండి డైరెక్ట్ ఇంటికే వెళ్లి లేదా సొంత పనులు చూసుకుంటూ ఉంటారు. ఇక్కడ ప్రజలకు మాత్రం సిబ్బంది అధికారులు లంచ్ టైం కు వెళ్లారని అబద్ధాలు చెబుతూ ప్రజలను కార్యాలయాల చెట్టుకు తిప్పుకోవడం సర్వసాధారణంగా మారింది. అసలు జిహెచ్ఎంసి పరిధిలో లంచ్ టైం ఎప్పుడు అన్నది గోడల పైన రాస్తే బాగుంటుందని ప్రజలు ఇబ్బంది పడరని ఈ చిన్నపాటి విషయాన్ని కూడా ఉన్నత అధికారులు జిహెచ్ఎంసి కమిషనర్ పట్టించుకోకపోవడంతో ప్రజలకు శాపంగా మారింది. ఇప్పుడైనా జిహెచ్ఎంసి ఉన్నత అధికారులు జోనల్ కమిషనర్ స్పందించి ఫీల్డ్ వర్క్ లంచ్ టైం పేరుతో డ్యూటీకి గైహాజరవుతున్న ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకోవాలని బయోమెట్రిక్ పద్ధతిని ప్రవేశపెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

రేపే అసెంబ్లీ ప్రత్యేక సమావేశం

- కులగణన, ఎస్సీ వర్గీకరణపై చర్చకు అవకాశం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఒక రోజు ముందుగానే నిర్వహించనున్నారు. కులగణన, ఎస్సీ వర్గీకరణ అంశాలపై చర్చించేందుకు ఈ నెల 5న కేబినెట్ భేటీ నిర్వహించి అనంతరం అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో వీటిపై చర్చించాలని భావించారు. ఈ విషయాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్వయంగా ఈ నెల 1వ తేదీన వెల్లడించారు. అయితే ఒక రోజు ముందుగానే అంటే ఈ నెల 4వ తేదీనే తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ మేరకు శాసనసభ కార్యదర్శి నరసింహాచార్యులు ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలకు ముందు ఉదయం పది గంటలకు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ జరగనుంది. ఈ సమావేశంలో బీసీ సబ్ కమిటీ కులగణన నివేదిక, ఎస్సీ వర్గీకరణపై ఏక సభ్య కమిషన్ నివేదికను కేబినెట్‌కు అందజేస్తారు. కుల గణన నివేదిక, ఎస్సీ వర్గీకరణపై చర్చించి మంత్రి మండలి నిర్ణయం తీసుకుంటుంది. క్యాబినెట్ సమావేశం అనంతరం 11 గంటలకు శాసనసభ, శాసనమండలి ప్రత్యేక సమావేశాలు ప్రారంభమవుతాయి. శాసనసభ, శాసనమండలిలో ఈ రెండు నివేదికలను ప్రవేశపెట్టి చర్చిస్తారు.

బాబా రాందేవ్‌పై అరెస్ట్ వారెంట్

తిరువనంతపురం (ప్రశ్న న్యూస్) ప్రముఖ యోగా గురువు బాబా రాందేవ్ పై కేరళ కోర్టు నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. బాబా రాందేవ్ సహచరుడు, పతంజలి ఆయుర్వేద సంస్థ ఎండీ ఆచార్య బాలకృష్ణ పైనా వారెంట్ ఇష్యూ చేసింది. పతంజలి ఆయుర్వేద ఉత్పత్తులకు సంబంధించిన ప్రకటనలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని, అవాస్తవాలను ప్రచారం చేశారని ఆరోపణలు వచ్చాయి. దీనికి సంబంధించి కేరళ డ్రగ్ ఇన్ స్పెక్టర్ వారిద్దరిపై కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణలో భాగంగా పాలక్కాడ్ కోర్టు బాబా రాందేవ్ కు, ఆచార్య బాలకృష్ణకు గతంలో నోటీసులు పంపించింది.ఈ నెల 1న విచారణకు స్వయంగా హాజరుకావాలని ఆదేశించింది. అయితే, శనివారం జరిగిన విచారణకు వారిద్దరూ హాజరుకాలేదు. దీంతో వారిపై నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. ఈ కేసును ఫిబ్రవరి 15న విచారిస్తామని చెబుతూ వాయిదా వేసింది. కాగా, పతంజలి అనుబంధ సంస్థ దివ్య ఫార్మసీకి చెందిన పది ఉత్పత్తులపై ప్రభుత్వం గతంలోనే వేటు వేసింది. ఆ ఉత్పత్తులకు సంబంధించి ప్రసార మాధ్యమాల్లో విడుదల చేసిన ప్రకటనలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని పేర్కొంటూ వాటి తయారీ లైసెన్స్ ను రద్దు చేసింది.

సమావేశం నిజమే కానీ రహస్యం ఏమీ లేదు

- ఎమ్మెల్యేల రహస్య భేటీపై అనిరుధ్ రెడ్డి స్పందన

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు పదిమంది రహస్యంగా సమావేశమయ్యారనే వార్త శనివారం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ సమావేశానికి జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి నాయకత్వం వహించారని ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పందించారు. 'ఎమ్మెల్యేలం సమావేశమైన మాట వాస్తవమే కానీ అందులో రహస్యం ఏమీ లేదు' అని వివరణ ఇచ్చారు. రహస్యంగా భేటీ కావాల్సిన అవసరమూ తమకు లేదని స్పష్టం చేశారు. ఈమేరకు ఆదివారం ఓ మీడియా సంస్థతో ఎమ్మెల్యే మాట్లాడుతూ తన వ్యక్తిత్వాన్ని తప్పుగా చూపిస్తే ఊరుకోబోనని హెచ్చరించారు. రెవెన్యూ మంత్రి వద్ద తాను ఏ ఫైలు కూడా పెట్టలేదని తేల్చిచెప్పారు. నేను పెట్టానని చెబుతున్న ఫైల్ ఏంటో ఆయనే (నాగర్ కర్నూలు ఎంపీ మల్లు రవి) చెప్పాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గాల అభివృద్ధిపై ఎమ్మెల్యేలు కలిసి మాట్లాడుకుంటే తప్పేముందని అనిరుధ్ రెడ్డి ప్రశ్నించారు. అయితే, పార్టీ అధిష్ఠానానికి చెప్పాల్సింది చాలానే ఉందని వ్యాఖ్యానించారు. త్వరలో పార్టీ రాష్ట్ర ఇన్ చార్జి దీపాదాస్ మున్షిని కలిసి అన్ని విషయాలు మాట్లాడతానని వివరించారు.

- నిధుల కేటాయింపులో అన్యాయం..

ప్రభుత్వం నిధుల కేటాయింపులో తమకు అన్యాయం చేస్తోందని కొంతమంది ఎమ్మెల్యేలు వాపోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. మంత్రులు ఉన్న నియోజకవర్గాలకే నిధులు వెళుతున్నాయి తప్ప తమ నియోజకవర్గాలకు రావడంలేదని మండిపడుతున్నట్లు సమాచారం. ఇదే విషయంపై ఇటీవల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు రహస్యంగా భేటీ అయినట్లు వార్తలు వినిపించాయి. దీంతో అప్రమత్తమైన టీపీసీసీ సారథి మహేశ్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి ఫోన్ చేశారని, అది కేవలం లంచ్ మీటింగ్ మాత్రమేనని అనిరుధ్ రెడ్డి వివరణ ఇచ్చారని పార్టీ వర్గాల సమాచారం.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588